Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 సంచిక : 304 మేడ్చల్ మల్కాజ్‌గిరి 22 నవంబర్ 2023 బుధవారం పేజీలు : 4

## వేరే రాష్ట్రంలో కేసైనా ముందస్తు బెయిల్ ఇవ్వొచ్చు

న్యూఢిల్లీ : వేరే రాష్ట్రంలో కేసు నమోదైనా.. నిందితులకు హైకోర్టులు, సెషన్స్ కోర్టులు బెయిల్ ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 'ప్రియ ఇందోరియా వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక' కేసులో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రియ ఇందోరియా కర్ణాటకలోని తన భర్త వేధింపులపై రాజస్థాన్‌లోని పుట్టింటికి తిరిగి వెళ్లాక.. అక్కడ కేసు పెట్టారు. విషయం తెలుసుకున్న ఆమె భర్త బెంగళూరు జిల్లా కోర్టు నుంచి ముందస్తు బెయిల్ తీసుకోగా.. దాన్ని ప్రియ ఇందోరియా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. .జీవించే హక్కు, స్వేచ్ఛాహక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు స్థానిక సెషన్స్/హైకోర్టులకు బెయిల్ ఇచ్చే విచక్షణాధికారాలున్నాయని పేర్కొంటూ సుప్రీంకోర్టు జిల్లా కోర్టు నిర్ణయాన్ని సమర్థించింది.




# కొత్త కల్చర్

## పెయిడ్ సర్వేలు..నిజమెంత?

హైదరాబాద్ : కీలకమైన ఎన్నికల వేళ.. ప్రజల అభిప్రాయమే పార్టీల గెలుపు ఓటముల్ని డిసైడ్ చేస్తున్న నేపథ్యంలో..వారి అభిప్రాయాల్ని మార్చేందుకు.. వారిని ప్రభావితం చేసేందుకు వీలుగా రాజకీయపార్టీలు అనుసరిస్తున్న కొత్త వ్యూహం ఇప్పుడు ఆంధ్రా, తెలంగాణ రాజకీయాల్లోకి వచ్చేసిందన్న మాట వినిపిస్తోంది. నిజాన్ని అబద్దంగా.. అబద్ధాన్ని నిజంగా మార్చేసి.. మార్ఫింగ్ చేసే మాయాజాలం ఇప్పటికే సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఉన్న సంగతి తెలిసిందే. దీనికి కొనసాగింపుగా కొత్త దరిద్రాన్ని జనం మీద రద్దేందుకు పక్కా ప్లానింగ్ జరుగుతోంది. ఇంతవరకు పెయిడ్ ఆర్టికల్స్.. పెయిడ్ గెస్టులు.. పెయిడ్ న్యూస్.. ఇలా ఎన్నో దరిద్రాల్ని తీసుకొచ్చిన పార్టీలు ఇప్పుడు తెలంగాణ ఎన్నికల సందర్భంగా పెయిడ్ సర్వేల పేరుతో చేస్తున్న విన్యాసాలు అన్ని ఇన్ని కావు. మీడియా విస్తృతి పెరగటం.. ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ కోసం కొత్త ఎత్తులు వేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇందులో భాగంగా అటు అధికార పక్షం.. ఇటు విపక్షాలు పెయిడ్ సర్వేల మీద పడుతున్నట్లు చెబుతున్నారు. ఇటీవల కాలంలో వెలువడిన ఎన్నికల సర్వేలకు సంబంధించి ఆసక్తికర అంశాలు వెలుగు చూస్తున్నాయి. కొన్ని సర్వే సంస్థలు విపక్షాలకు గెలుపు అవకాశాల్ని కట్టబెడుతుంటే.. మరోవైపు మరికొన్ని సర్వే సంస్థలు తెలంగాణ అధికారపక్షానికి గెలుపు ఖాయమన్న ధీమాను వ్యక్తం చేస్తున్నాయి.

అయితే.. పేరున్న సంస్థలతో పాటు.. పెద్దగా పేరు ప్రఖ్యాతులు లేని సర్వే సంస్థల మీద ఆధారపడి.. సర్వే రిపోర్టుల పేరుతో చేస్తున్న హడావుడి అంతకంతకూ ఎక్కువ అవుతుందని చెబుతన్నారు. ఈ మధ్యన విడుదలైన ఒక సర్వేకు సంబంధించి రాజకీయ వర్గాల్లోనూ.. పాత్రికేయ వర్గాల్లోనూ ఆసక్తికర చర్చ నడుస్తోంది. భారీ శాంపిల్ తో తాము వేస్తున్న అంచనా నిజం కావటం ఖాయమన్న మాటను గొప్పగా చెప్పటం.. తమ అనుకూల మీడియాతోపాటు.. సోషల్ మీడియాలోనూ ఈ వివరాల్ని ప్రచారం చేస్తూ.. ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ ను పెంపొందించే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తెర మీదకు వచ్చే సర్వేల్లో చాలావరకు పెయిడ్ సర్వేలని.. వాటిని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదంటున్నారు. ఈ ఎన్నికల్లో ఈ దరిద్రం అంతకంతకూ ఎక్కువగా ఉండటం ఖాయమని చెబుతున్నారు.

## బీజేపీలో ఒంటరిగా మిగిలిపోతున్న ఈటల




హైదరాబాద్ : కేసీఆర్ పై కోపంతో బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరి.. ఉప ఎన్నికల్లో విజయం సాధించిన ఈటల రాజేందర్ ఇప్పుడు ఆ పార్టీలో ఒంటరిగా మిగిలిపోతున్నారా? అంటే రాజకీయ వర్గాల నుంచి అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. పార్టీలో కీలక నేతగా ఉండాల్సిన ఈటలకు బీజేపీలో ప్రాధాన్యత లభించడం లేదనే చెప్పాలి. తాజాగా వేములవాడ టికెట్ ను తుల ఉమకు మొదట కేటాయించిన బీజేపీ.. అనంతరం ఆ సీటును చెన్నమనేని వికాస్ రావుకు ఇవ్వడమే అందుకు నిదర్శనమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చినప్పుడు ఈటల రాజేందర్ వెంట తుల ఉమ ఉన్నారు. ఈటలతో పాటు బీజేపీలో ఆమె చేరారు. ఆమెకు వేములవాడ టికెట్ ఇప్పిస్తానని ఈటల అప్పుడు హామీనిచ్చారు. కానీ మరోవైపు మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావు బీజేపీలో చేరి వేములవాడ టికెట్ పై కన్నేశారు. కానీ అధిష్టానంతో మాట్లాడి వేములవాడ టికెట్ ను తుల ఉమకే వచ్చేలా ఈటల చేశారు.

దీంతో ఈటల పంతం నెగ్గించుకున్నారనే వ్యాఖ్యలు వినిపించాయి. కానీ నామినేషన్ల చివరి రోజు తుల ఉమను కాదని వికాస్ రావుకు బీజేపీ బీ ఫాం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. బీజేపీ నుంచి వేములవాడ అసెంబ్లీ స్థానంలో వికాస్ రావు పోటీకి నిలిచారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అండతోనే వికాస్ కు టికెట్ వచ్చిందనే చెప్పాలి. దీంతో ఈటల మాటకు పార్టీలో విలువ లేదన్నది మరో తేటతెల్లమైందనే రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక బీఆర్ఎస్ నుంచి ఈటలతో కలిసి బీజేపీలో చేరిన ఏనుగు రవీందర్ రెడ్డి ఆ పార్టీలో తగిన గుర్తింపు లేదని కాంగ్రెస్ లో చేరిపోయారు. ఇప్పుడు బాన్సువాడ నుంచి ఆయన పోటీ చేస్తున్నారు. దీంతో ఒక్కొక్కరిగా తన సన్నిహితులు వెళ్లిపోతుండటంతో బీజేపీలో ఈటల ఒంటరిగా మిగిలారనే టాక్ వినిపిస్తోంది.

## కీలక నియోజకవర్గంలో గెలుపు ఎవరిది?

కరీంనగర్ : తెలంగాణ అసెంబ్లీకి నవంబర్ 30న ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికలకు ఇంకా 15 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. నామినేషన్ల పర్వం కూడా ముగియడంతో అభ్యర్థులు పూర్తిగా ప్రచారంపైనే దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కీలక నియోజకవర్గాల్లో ఒకటిగా నిలుస్తోంది.. కరీంనగర్. ఈ స్థానంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కారణం ఇక్కడ నుంచి తెలంగాణ బీజేపీ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుతం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బండి సంజయ్ బరిలో ఉండటమే. మరోవైపు ఆయన కరీంనగర్ ఎంపీగా కూడా ఉన్నారు. 2018లోనూ కరీంనగర్ అసెంబ్లీకి పోటీ చేసిన బండి సంజయ్ బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో కరీంనగర్ లోక్ సభా స్థానం నుంచి బరిలోకి దిగి బండి సంజయ్ గెలుపొందారు. ఇప్పుడు మరోసారి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. కాగా బీఆర్ఎస్ తరఫున ప్రస్తుతం కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ పోటీ చేస్తున్నారు. మున్నూరు కాపులు అత్యధిక సంఖ్యలో ఉన్న కరీంనగర్ నియోజకవర్గంలో విజేతలను ఆ సామాజికవర్గంతోపాటు ముస్లింలు నిర్ణయించనున్నారు. బీజేపీ తరఫున బరిలో ఉన్న బండి సంజయ్, బీఆర్ఎస్ తరఫున బరిలో ఉన్న గంగుల కమలాకర్ ఇద్దరూ మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందినవారు కావడం విశేషం. ఇక కాంగ్రెస్ తరఫున పురుమళ్ల శ్రీనివాస్ పోటీ చేయనున్నారు. ఈయన సైతం మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందినవారే కావడం గమనార్హం. ఇలా అన్ని ప్రధాన పార్టీలు మున్నూరు కాపులకే సీట్లు కట్టబెట్టాయి. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 3,40,520 మంది ఉండగా వీరిలో 60 వేలకు పైగా మున్నూరు కాపులు ఉన్నారు. 68 వేలకు పైగా ముస్లింలు ఉండటం విశేషం. వీరి తర్వాత వెలమలు దాదాపు 40





వేలు, రెడ్లు 22 వేల ఓటర్లు ఉన్నారు. కరీంనగర్ స్థానంలో గతంలో వెలమ సామాజికవర్గం బలంగా ఉంది. ఆ సామాజికవర్గం తరఫున పలువురు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అయితే ఆ తర్వాత మున్నూరు కాపులు దూసుకొచ్చారు. ఇక గెలుపు ఓటముల విషయానికొస్తే బీజేపీ ఫైర్‌బ్రాండ్ బండి సంజయ్ బీజేపీ సీఎం అభ్యర్థుల జాబితాలో ఉన్నారని అంటున్నారు. తాము అధికారంలోకి వస్తే బీసీని సీఎంను చేస్తామని బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. గత మూడుసార్లు ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి బండి సంజయ్ ఓడిపోయారు. ఈ సానుభూతి, ప్రధాని మోదీ ఆకర్షణ తనకు కలసి వస్తుందని సంజయ్ భావిస్తున్నారు. ఇక గంగుల కమలాకర్ నాలుగోసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. మూడుసార్లు వరుసగా గెలిచి హ్యాట్రిక్ సృష్టించారు. మంత్రిగా ఉండటం, ఆర్థిక బలం పుష్కలంగా ఉండటం కమలాకర్ బలాలు.

ఇక కరీంనగర్ రూరల్ మండల జేడ్పీటీసీగా చేసిన పురుమళ్ల శ్రీనివాస్ కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్నారు. ఆయన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇమేజ్ తో పాటు బీఆర్ఎస్ పై ఉన్న వ్యతిరేకత తనకు కలిసి వస్తాయని నమ్ముతున్నారు. మరి విజయం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే.

## కేసీఆర్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న

# కామారెడ్డి

## పలు కుల సంఘాల నుండి వెల్లువెత్తుతున్న డిమాండ్లు




కామారెడ్డి : కేసీయార్లో కామారెడ్డిలో గెలుపుపై అనుమానాలు పెరిగిపోతున్నాయా ? అంతిమ ఫలితం ఎలాగ ఉండబోతోందో తెలీదు కానీ ఇప్పటికైతే కేసీయార్ లో టెన్షన్ స్పష్టంగా తెలుస్తోంది. ఎలాగంటే నియోజకవర్గంలోని సామాజికవర్గాల సంఘాలతో మంత్రులను భేటీలు చేయమని ఆదేశించారు. కులసంఘాలతోను సంఘాల్లోని ప్రముఖులతోను భేటీలు నిర్వహించి మద్దతు కూడగట్టాలని కేసీయార్ మంత్రరులను ఆదేశించటమే ఉదాహరణ. కేసీయార్ నుండి ఆదేశాలు రావటం ఆలస్యం వెంటనే మంత్రులు కూడా తమ నియోజకవర్గాల్లో ప్రచారాన్ని పక్కనపెట్టేసి కామారెడ్డిలతో పర్యటించారు. నిజానికి కేసీయార్ నామినేషన్ వేస్తే చాలు గెలిచిపోవాలి.

ఎందుకంటే తెలంగాణాలో దేశంలోనే మరో రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి చేశారు కాబట్టి. దేశంలోని మరే రాష్ట్రంలోను జరగనంతటి సంక్షేమపథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు కాబట్టి. అభివృద్ధి, సంక్షేమపథకాల్లో అంత ఘనంగా ముందుకు తీసుకెళుతున్న కేసీయార్ మరి కామారెడ్డిలో ఎందుకని కులసంఘాల నేతలతో మీటింగులు పెట్టిస్తున్నట్లు ? ముస్లిం సంఘాలు, పెద్దలతో మంత్రి మహ్మద్ ఆలీ ఆత్మీయ సమావేశాలు పెట్టుకున్నారు. ముస్లింల ఓట్లన్నీ కేసీయార్ కు వేసి గెలిపించాలని రిక్వెస్టుచేశారు. గౌడ్ సామాజికవర్గం పెద్దలతో మంత్రి శ్రీనివాస్ గౌడ్, ముదిరాజ్ సామాజికవర్గంలోని పెద్దలతో శాసనమండలి వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్, రెడ్డి సంఘాలతోను, సంఘాల్లోని పెద్దలతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కేసీయార్ చెప్పుకుంటున్నట్లు నిజంగానే అభివృద్ధి, సంక్షేమపథకాలను అంత ఘనంగా అమలుచేస్తున్నదే నిజమైతే ఎన్నికల సమయంలో కులసంఘాలతో, పెద్దలతో మీటింగులు పెట్టుకుని ఓట్లేయమని బతిమలాడుకోవాల్సిన అవసరం ఏముంది ? ద్వితీయ శ్రేణి నేతలను ఇతర పార్టీల్లోని అసంతృప్తులకు గాలమేయమని, బీఆర్ఎస్ లోకి లాగేయమని ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చింది ? కేసీయార్ చెబుతున్నదంతా నిజంగా నిజమే అయితే ఇతర పార్టీల్లోని నేతలే తమంతట తాముగానే బీఆర్ఎస్ లో చేరిపోతారు కదా. మామూలు జనాలు కూడా సామాజికవర్గాలను పట్టించుకోకుండా, పార్టీలను లెక్కచేయకుండా మూకుమ్మడిగా కేసీయార్ కు ఓట్లేసి గెలిపించుకోవాలి. కానీ ఇక్కడ అలాగే జరుగుతోందా ? పూర్తి విరుద్ధంగా జరుగుతోందని అందరికీ అర్థమవుతోంది. అందుకనే కేసీయార్లో కామారెడ్డి టెన్షన్ పెరిగిపోతోంది.

# సంపాదకీయం

## బీఆర్ఎస్ తప్ప వేరే దిక్కులేదా ?

చేతులు కలపటానికి బీఆర్ఎస్ తప్ప సీపీఎంకు వేరే దిక్కు లేనట్లుంది. అందుకనే మంత్రి హరీష్ రావు, బీఆ ర్ఎస్ నేతల సీపీఎం నేతలు భేటీ జరిగింది. మద్దతుకోరుతు హరీష్ నాయకత్వం లోని బీఆర్ఎస్ నేతలు కొందరు సీపీఎం పార్టీ నేతలతో చర్చలు జరిపారు. నిజానికి బీఆర్ఎస్ నేతలను సీపీఎం నేతలు దగ్గరకు కూడా రానిచ్చుండ కూడదు. ఎందుకంటే అవసరానికి వామపక్షాలను కేసీయార్ వాడుకుని అవసరం తీరగానే తీసి అవతల పాడేశారు. అందుకనే అప్పట్లో కేసీయార్ ను శాపనార్ధాలు పెట్టిన సీపీఎం ఇపుడు మళ్ళీ భేటీ అవటమే చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని తమ అభ్యర్ధులకు మద్దతిచ్చి గెలిపించాలని హరీష్ సీపీఎం నేతలను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన సీపీఎం నేతలు రాష్ట్రకమిటీతో మాట్లాడి ఏ సంగతి చెబుతామని చెప్పి పంపేశా రు. ఇక్కడే సీపీఎం వైఖరిపైన జనాల్లో విపరీతమైన వ్యతిరేకత కనబడుతోంది. మునుగోడు అసెంబ్లీ ఉపఎన్నికల్లో కేసీ యార్ వామపక్షాల మద్దతు తీసుకున్నా రు. వామపక్షాల మద్దతు లేకుండా బీఆర్ఎస్ ఒంటరిగా పోటీచేస్తే గెలుపు కష్టమని కేసీయార్ కు అర్ధమైంది. అం దుకనే కమ్యూనిస్టు పార్టీల కార్యదర్శు లతో మాట్లాడి, బతిమలాడుకుని ఒప్పించారు. అప్పట్లో జరిగిన ఒప్పందం ఏమిటంటే తొందరలో జరగబోయే ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంటానని. అయితే మునుగోడు ఉపఎన్నికలో గెలవగానే కేసీయార్ వైఖరిలో మార్పు వచ్చేసింది. తర్వాత కమ్యూనిస్టులను మళ్ళీ కేసీయార్ దగ్గరకు రానీయలేదు. ఎన్నికల్లో పొత్తులపై చర్చించాలని, పొత్తు విషయం తేల్చమని వామపక్షాలు ఎన్నిసార్లు అడిగినా కేసీయార్ అసలు స్పందించనే లేదు. దాంతో ఎదురుచూసి చూసి చివరకు లాభంలేదని కాంగ్రెస్ తో చర్చలు జరిపాయి. ఈ సందర్భంగానే కేసీయార్ వైఖరిపై సీపీఎం నేతలు నానా శాపనార్ధాలు పెట్టారు. బీఆర్ఎస్ ఓటమికి తాము పనిచేస్తామని శపథంకూ డా చేశారు. కాంగ్రెస్ తో పొత్తు చర్చలు ఫెయిలైన కారణంగా 18 చోట్ల సీపీఎం పోటీచేస్తోంది. ఎలాగూ కాంగ్రెస్ తో పొ త్తు లేదుకాబట్టి బీఆర్ఎస్ మళ్ళీ సీపీ ఎం తో భేటీ అయ్యారు. వాళ్ళు వచ్చి మా ట్లాడుతామని అడగ్గానే సీపీఎం కూడా రెడీ అనేసింది. ఇక్కడే సీపీఎంకు బీఆర్ఎ స్ తప్ప వేరేదిక్కులేదా ? అని అనిపిస్తోంది.

# జిల్లాలో పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్




జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్ గిరి (గరుడ వార్త) : రాష్ట్ర శాసనసభ -2023 ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ సూచనలు తప్పకుండా పాటిస్తున్నామని ఈ విషయంలో జిల్లాలో పోలింగ్ నిర్వహణకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, కు మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపినారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారితో వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ తమరి సూచనల ప్రకారం ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లా వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికతో పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సువిధ యాప్లో ఇప్పటి వరకు వచ్చినవన్నీ పూర్తి చేశామని ఎలాంటి పెండింగ్ లేకుండా చూస్తున్నామని ఈ విషయంలోఆర్వోలతో మానిటరింగ్ చేయడం జరుగుతుదని వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్కు వివరించారు. అలాగే జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే వారి ఓటర్ల జాబితా వివరాలను అందజేస్తున్నామని వీడియో కాన్ఫరెన్స్లో వివరించారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్కు సంబంధించి ముందస్తుగానే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ చేయడంతో పాటు ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్నామని అందుకు సంబంధించి ప్రతి రోజూ నివేదిక తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నాము అని తెలిపినారు. జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవీఎమ్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వీడియో కాన్ఫరెన్స్లో తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి కృష్ణారెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి వంశీమోహన్. జిల్లా ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి...

### జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్... జిల్లా కలెక్టరేట్లో ఈవీఎమ్లు, బ్యాలెట్ యూనిట్లపై రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన, జిల్లాఎన్నికల సిబ్బందికి సూచనలు.... మేడ్చల్ - మల్కాజిగిరి ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్ గిరి (గరుడ వార్త) : రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొదటి విడత ర్యాండమైజేష్ ప్రక్రియను జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రజాప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామని... అదే విధంగా జిల్లాకు కేటాయించిన అదనపు బ్యాలెట్ యూనిట్ల పరిశీలన సైతం పూర్తయిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లాలోని గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని మల్కాజిగిరి, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గాలకు అదనపుంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అవసరం కాగా అందులో మల్కాజిగిరి నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు 1,096, కంట్రోల్ యూనిట్లు 23 చొప్పున.... ఉప్పల్ నియోజకవర్గానికి బ్యాలెట్ యూనిట్లు 1,060, అలాగే కంట్రోల్ యూనిట్లు 15 కేటాయించి ర్యాండమైజేషన్ ప్రక్రియను సైతం పూర్తి చేసినట్లు వివరించారు. కలెక్టరేట్లో బ్యాలెట్ యూనిట్ల, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పరిశీలించిన అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు అనంతరం జిల్లా కలెక్టరేట్లో అదనపు బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్రరెడి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ప్రత్యేకంగా పరిశీలించారు. జిల్లాకు వచ్చిన అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ పరిశీలన పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో శాసనసభ ఎన్నికల దృష్ట్యా వినియోగించే బ్యాలెట్ యూనిట్లను, వీవీ ప్యాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అక్కడ ఉన్న సిబ్బందికి అవసరమైన పలు సూచనలు చేశారు. అలాగే రాజకీయ పార్టీల నాయకులకు అన్ని వివరాలను స్పష్టంగా తెలియజెప్పారు.

# పద్మశాలీలు రాజకీయాల్లో సైతం ముందుకు రావాలి

### స్థలంతో పాటు పద్మశాలి భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం మంత్రి మల్లారెడ్డి.. పద్మశాలీలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలి... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గణేష్ నేత చిట్టి మల్ల



జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్ గిరి (గరుడ వార్త) : పద్మశాలి సోదరులు రాజకీయాల్లో సైతం ముందుకు రావాలని మంత్రి మల్లారెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గణేష్ నేత చిట్టి మల్ల ఆధ్వర్యంలో పద్మశాలి ఆత్మీయ కార్తీక మాస మన భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి విచ్చేశారు. ఈ సందర్భ ంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ... అన్ని రంగాల్లో ముందుండే పద్మశాలీలు రాజకీయాల్లో సైతం ముందు ఉండాలని అన్నారు. అంతే కాకుండా ఈసారి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పద్మశాలిలకు మూడు ఎకరాల మేర స్థలం, పద్మశాలి భవనం నిర్మాణానికై ఆర్థిక సాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పద్మశాలి జిల్లా అధ్యక్షుడు గణేష్ నేత మాట్లాడుతూ పద్మశాలి కుల బంధువులందరినీ ఏకం చేయాలనే లక్ష్యంలో భాగంగానే ఆత్మీయ కార్తీక మాస వనభోజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లుగా తెలిపా రు. పద్మశాలీలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని అందుకు ఒకరికి మరొకరు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా తాము రాజకీయంగా బలంగా ఉన్నచోట రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలిలకు తప్పక అవకాశం కల్పించాలని అధ్యక్షులు గణేష్, మంత్రి మల్లారెడ్డిని కోరారు. సుమారు పదిహేను వందలకు పైగా పద్మశాలి ఆత్మీయ కార్తీకమాస వనభోజనం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి రాష్ట్ర కార్యదర్శి రంగుల శంకర్ నేత, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రేమ్ కిషోర్, అఖిల భారత పద్మశాలి మహిళా అధ్యక్షురాలు దుష్యంతల, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షురాలు రూప, తెలంగాణ పద్మశాలి యువజన అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, అలియాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పడిగే రవి, ప్రధాన కార్యదర్శి సామల నరసింహ, ఎంపీటీసీ కోడూరు అశోక్ తో పాటుగా మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని వివిధ పద్మశాలి సంఘాలకు చెందిన అధ్యక్షులు, ప్రధాన, కార్యదర్శులు సంఘ సభ్యులు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# ప్రజలకు రోజురోజుకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెరుగుతోంది... సీనియర్ నాయకులు కమటం కృష్ణారెడ్డి

శామీర్ పేట (గరుడ వార్త) : కర్ణాటక ఎన్నికల తర్వాత యావత్ దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తుందని సీనియర్ నాయకులు కమటం కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం శామీర్పేట మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు టి. యాదగిరి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కంఠం కృష్ణారెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా అలియాబాద్ గ్రామంలో ఇంటింటికి వెళ్తూ... కాంగ్రెస్



పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో పై వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, తప్పకుండా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని వారు వివరించారు. అలియాబాద్ గ్రామ ప్రచారంలో బండి రామ్, రెడ్డి ముద్దం సుధాకర్ రెడ్డి బోయిని రాములు, ఎస్. కుమార్, ముద్దం సంజీవరెడ్డి, నాగ మల్లారెడ్డి, ధర్మారెడ్డి, జె. ఈశ్వర్, వీరారెడ్డితో పాటుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహించారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అందరి ధర్మం

### మాజీ సర్పంచ్ గాదె గౌరీ కుమారి వెంకటేష్

శా మీర్ పేట (గరుడ వార్త) : ఏ తోడు లేని వృద్ధులకు చేతనైన సహాయాన్ని అందించడం మానవ ధర్మమని అలియాబాద్ మాజీ



సర్పంచ్ గౌరీ కుమారి వెంకటేష్ అన్నారు. మంగళవారం అలియాబాద్ గ్రామంలో సంతానం లేని వృద్ధ దంపతులు అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి, వారికి కొన్ని రోజులపాటు సరిపడే నిత్యవసర సరుకులను మాజీ సర్పంచ్ గాదె గౌరీ కుమారి వెంకటేష్ కొనిపెట్టారు.

# ఓటు హక్కును పౌరులందరూ తప్పక వినియోగించుకోవాలి...

### పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న శామీర్పేట సీఐ నిరంజన్ రెడ్డి

శా మీర్ పేట (గరుడ వార్త) : ఓటు హక్కును వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం కూడదని, ఒక ఓటు కూడా ఎంతో కీలకమౌతుందన్న వాస్తవా న్ని విస్మరించొద్దని శామీర్పేట సిఐ నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. మంగళవారం సర్ రూర్న గర్ ఇండోర్ స్టేడియంలో పోస్టల్ బ్యాలెట్



ద్వారా తన ఓటు హక్కును సిఐ వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో ఉండే అన్ని శాఖల అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా, వారు సైతం వారి వారి ఓటు హక్కును వినియోగించుకునేలా ఎలక్షన్ కమిషన్ ఈసారి తగు చర్యలు చేపట్టింది. అనునిత్యం సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం వాటిల్లకుండా ఉండేందుకు కృషి చేసే పోలీస్ సిబ్బంది సైతం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న వాస్తవాన్ని గుర్తించి, ప్రతి పౌరుడు మెరుగైన సమాజం కోసం తమ ఓటు హక్కుని తప్పక వినియోగించుకోవాల్సిన ఎంతైనా ఉందని ఇలాంటి వాస్తవాలు చెప్పకనే చెబుతుంటాయి.

# అభ్యర్థులూ.. పారాహుషార్

పెద్దపల్లి : శాసనసభ సమరంలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. బరిలో నిలిచిన అభ్యర్థులు తమ ప్రచారాలు ముమ్మరం చేస్తున్నారు. పోటా పోటీగా సభలు, సమావేశాలు, ర్యాలీలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఓట్ల వేటలో అభ్యర్థులు ఆరాటపడుతుండగా.. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై అధికార యంత్రాంగం నిఘా కట్టుదిట్టం చేసింది. నియోజకవర్గాల్లో నాలుగు రకాల నిఘా బృందాలు అభ్యర్థుల ప్రచారంలో నీడలా వెంటాడుతున్నాయి. ప్రచార పర్వం మొదలుకొని ఎన్నికల ఖర్చులను నిశితంగా పరిశీలిస్తున్నాయి. పూర్తి ఆధారాలతో ఈసీఈకి నివేదించే పనిలో నిమగ్నమయ్యాయి.

సామాజిక మాధ్యమాలపై నిఘా

సామాజిక మాధ్యమాల్లో అభ్యర్థుల ప్రచారాలపై అధికారులు ఓ కన్నేశారు. మత విద్వేషాలు, ఒకరిని కించపరచడం, రెచ్చగొట్టే సందేశాలపై అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా కేంద్రంలో మానిటరింగ్ సెల్‌లో టీవీల్లో ప్రసారం అయ్యే ప్రచారం, ప్రకటనలు ఇలా ప్రతిదీ



రికార్డు చేస్తున్నారు. విద్యా సంస్థలు, ప్రార్థన స్థలాల్లో ప్రచారం నిర్వహించరాదని అభ్యర్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకోనున్నారు. నియోజకవర్గానికొక వ్యయ బృందం అభ్యర్థుల ఖర్చుల వివరాలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. అభ్యర్థుల ప్రతి కదలికలను ఎన్నికల సంఘం పరిశీలిస్తుంది.

పారదర్శకంగా అమలుకు పర్యవేక్షణ

జిల్లాలో రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల్లో ఎన్నికల నియమావళి పారదర్శకంగా నిర్వహించేందుకు నిఘా బృందాల పర్యవేక్షణ కొనసాగుతోంది. ప్రతి నియోజకవర్గానికి ఫ్లయింగ్ స్క్వాడ్ (ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వైలెన్ (ఎస్ఎస్‌ఎస్టీ), వీడియో సర్వైలెన్ (వీఎస్టీ), వీడియో వీవింగ్ (వీవీటీ) బృందాలను నియమించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా, నగదు, మద్యం, ఇతర కానుకల పంపిణీపై ఎప్పటికప్పుడు వారికి కేటాయించిన ప్రాంతాల్లో నిరంతరంగా శ్రమిస్తున్నాయి. కోడ్ ఉల్లంఘనపై ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేస్తే అధికారులు అక్కడికి వెళ్లి పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నారు.

# ఆన్‌లైన్ ప్రచారం అనుసరణ ఘనం

సిరిసిల్ల : వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్.. ఇలా ఏ సామాజిక మాధ్యమం చూసినా పార్టీల ప్రచారంతో హోరెత్తుతున్నాయి. నేతల మాటల తూటాలు, విమర్శనాస్త్రాలు .. వీటికి తోడు వీడియో దృశ్యాలు, ఫొటోలు.. ఇలా ఒక్కటేమిటి.. ఎన్నికల ప్రచారం సామాజిక మాధ్యమాల్లోనూ హోరెత్తుతోంది.

పదేళ్ల కిందటితో చూస్తే అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి తోడు ఇంటర్నెట్ వినియోగం గణనీయంగా పెరిగింది. ప్రతి ఇంట్లో విరివిగా సామాజిక మాధ్యమాలను వినియోగిస్తుండటం అభ్యర్థులకు వరంగా మారింది. పార్టీల వారీగా సోషల్ మీడియా బృందానికి తోడు అభ్యర్థులు వ్యక్తిగతంగానూ ఏర్పాటు చేసుకున్నారు. చాలా వరకు వీటిని హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నారు. వీడియోలు, ఫొటోలు, పోస్టర్లు రూపొందించి ఎప్పటికప్పుడు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సామాజిక మాధ్యమాల్లో నాయకులతో పాటు వారిని అనుసరిస్తున్నవారు కూడా అధికంగానే ఉన్నారు.

అందరూ యాక్టివ్..ఉమ్మడి జిల్లాలో వివిధ పార్టీల నేతలందరూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా కనిపిస్తున్నారు. భాజపా నుంచి బండి సంజయ్, ఈటల రాజేందర్‌లు ఫేస్‌బుక్, ఎక్స్‌ల్లో యాక్టివ్‌గా ఉంటారు. ప్రతి పర్యటనకు సంబంధించి లైవ్ కవరేజీ ఇస్తారు. కాంగ్రెస్ నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జీవన్‌రెడ్డిలు వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ స్థానికులతో మాట్లాడుతున్న ఫొటోలు, వీడియోలనూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తుంటారు.

మంత్రి కేటీఆర్ ఎక్స్‌లో స్వయంగా పోస్టులు పెడుతుంటారు. ప్రభుత్వ పని తీరును కవితాత్మకంగా వివరిస్తుంటారు.

గ్రామగ్రామాన సమూహాలుగ్రామాల్లో వాట్సాప్ వినియోగం ఎక్కువగా ఉంది. అన్ని పార్టీలకు జిల్లా, మండల, గ్రామం, వార్డుల వారీగా గ్రూపులున్నాయి. వీలైనంత ఎక్కువ మందితో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఆయా పార్టీల ప్రచారం ఎక్కడ జరిగినా సమాచారాన్ని గ్రూపులో పోస్టు చేస్తారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను పార్టీల సోషల్ మీడియా కన్వీనర్లు నాయకులకు వివరిస్తుంటారు.

# నేతల గ్రామం అంతర్గాం

జగిత్యాల : జగిత్యాల మండలం అంతర్గాం గ్రామం ప్రత్యేకత సంతరించుకుంది. గ్రామానికి చెందిన అనేక మంది చట్టసభలకు ఎన్నికయ్యారు. మాకునూరి ధర్మారావు 1962లో జగిత్యాల నియోజకవర్గం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికయ్యారు. అయితే ఎన్నికయ్యే సమయానికి ఆయన గుత్తేదారుగా ఉండడంతో ఏడాదికే అనర్హత వేటుపడింది. 1967లో మాకునూరి శ్రీరంగారావు కాంగ్రెస్ పార్టీ తరపున కరీంనగర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1985లో గౌడిసెల రాజేశంగౌడ్ శాసనసభకు ఎన్నికై ఎన్టీఆర్ మంత్రివర్గంలో ఐదేళ్లపాటు రాష్ట్ర న్యాయ, గృహ నిర్మాణశాఖ మంత్రిగా పనిచేశారు. అనంతరం వేములవాడ



నుంచి జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికై ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా ఐదేళ్లపాటు ఉన్నారు. సుద్దాల దేవయ్య మొదట కరీంనగర్ జడ్పీ ఛైర్మన్‌గా ప్రత్యక్ష ఎన్నికల్లో గెలుపొం దారు. రెండుసార్లు నేరెళ్ల, చొప్పదండి నియోజకవర్గాల నుంచి శాసనసభకు ఎన్నికై రాష్ట్ర సహకార మంత్రిగా పనిచేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్‌కుమార్ 2018లో శాసనసభకు ఎన్నికయ్యారు.

# ఎవరి వ్యూహం వారిదే..!

నల్గొండ : ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ఉద్ధృతంగా నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా పోటీ భారాస, కాంగ్రెస్ మధ్యే ఉండగా..కొన్ని చోట్ల భాజపా, సీపీఎం పార్టీలు ప్రధాన పార్టీల అభ్యర్థులకు పోటీనిస్తున్నాయి. ముఖాముఖీ, త్రిముఖ పోటీల్లో ఎవరు తమ గెలుపు అవకాశాలను దూరం చేస్తారోనన్న ఆందోళన భారాస, కాంగ్రెస్ అభ్యర్థుల్లో కనిపిస్తోంది.

ద్విముఖ వ్యూహంతో.. భారాస

అధికార భారాస ఎన్నికల్లో గెలుపు కోసం అన్ని నియోజకవర్గాల్లో ద్విముఖ వ్యూహంతో ముందుకెళ్తోంది. గ్రామస్థాయి అధ్యక్షులు, కార్యదర్శులతో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి రానున్న పక్షం రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చిస్తున్నారు. మరోవైపు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలతో పాటూ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రోడ్‌షోలతో క్షేత్రస్థాయిలో కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే తొమ్మిది నియోజకవర్గాల్లో సభలు ముగియగా..నకిరేకల్, నల్గొండల్లో సూర్యాపేటలో నిర్వహించనున్న సభల్లో సీఎం ఆయా నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులకు ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 26న ఉమ్మడి జిల్లాలోని పన్నెండు నియోజకవర్గాల్లో చివరి నాలుగు రోజుల ప్రచారం, పోల్ మేనేజ్‌మెంట్‌పై క్షేత్రస్థాయి ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి వ్యూహాలు రచించాలని ఇప్పటికే అధిష్ఠానం నుంచి ఆదేశాలు అందినట్లు సమాచారం.

అగ్రనేతల సభలతో.. భాజపా

సూర్యాపేట, నల్గొండ, భువనగిరిపై ప్రధానంగా దృష్టి సారించిన భాజపా మిగిలిన స్థానాల్లో ఓటుబ్యాంకును గణనీయంగా పెంచుకోవాలనే లక్ష్యంతో ఆ పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే సూర్యాపేటలో జనగర్జన పేరిట నిర్వహించిన సభకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరుకాగా.. నల్గొండలో జరిగే బహిరంగ సభలోనూ ఆయన పాల్గొని పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు. చివరి వారంలో ప్రధాని మోదీతో పాటూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో ఉమ్మడి జిల్లాలోని ఆలేరు, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ లాంటి ప్రాంతాల్లో సభలను నిర్వహించేలా పార్టీ అధిష్ఠానం, ఉమ్మడిజిల్లా నాయకులు కసరత్తు చేస్తున్నారు. చౌటుప్పల్‌లో బండి సంజయ్‌తో త్వరలోనే భారీ రోడ్‌షో నిర్వహించనున్నామని పార్టీ అభ్యర్థి కృష్ణారెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డికు వెల్లడించారు.

ప్రభుత్వ వ్యతిరేకతతో.. కాంగ్రెస్

ఉమ్మడి జిల్లాలోని మెజార్టీ నియోజకవర్గాల్లో ఇతర పార్టీల్లోని కీలక నేతలతో పాటూ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులంతా పార్టీలో చేరుతుండటంతో కాంగ్రెస్‌లో జోష్ నెలకొంది. మరోవైపు పదేళ్ల భారాస పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరగలేదని చెబుతూ ఆ ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మల్చుకుంటున్నారు. పార్టీ సంస్థాగతంగా బలంగా ఉన్నా.. కొన్ని చోట్ల బూత్ కమిటీలు పటిష్ఠంగా లేకపోవడంతో పోలింగ్ రోజున పోల్ మేనేజ్‌మెంట్‌తో పాటూ ఇతరత్రా వాటికి ఇబ్బందులు ఎదురవుతాయన్న ఆందోళన పార్టీ అభ్యర్థుల్లో వ్యక్తమవుతోంది. మరోవైపు నల్గొండ, సాగర్‌లో పార్టీ అగ్రనేత ప్రియాంకగాంధీ, భువనగిరిలో రాహుల్‌గాంధీ సభలకు పార్టీ అధిష్ఠానం ప్రయత్నాలు చేస్తోంది. ఒక దఫా కోదాడ, హుజూర్‌నగర్‌లో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పర్యటించగా..మరోసారి కొన్నిచోట్ల రోడ్‌షో చేయించాలని సీనియర్ నేతలు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. సూర్యాపేట లాంటి చోట్ల మాజీమంత్రి దామోదర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కలిసి ప్రచారం చేయడం కలిసొచ్చే అంశం.

పూర్వవైభవం కోసం.. సీపీఎం

ఒకప్పుడు ఉమ్మడి జిల్లాలో మిర్యాలగూడ, నకిరేకల్, నల్గొండ, తుంగతుర్తిలో గెలిచి ప్రధాన పార్టీలకు ధీటుగా నిలిచిన సీపీఎం పార్టీ ప్రస్తుతం పూర్వవైభవం సాధించే దిశగా ప్రయత్నాలు చేస్తోంది. ఆ పార్టీ నుంచి మిర్యాలగూడలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పోటీ చేస్తుండగా..హుజూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం కోడలు, గత ఎన్నికల్లో నల్గొండ ఎంపీగా పోటీ చేసిన మల్లు లక్ష్మి బరిలో నిలిచారు. ప్రధాన పార్టీల అభ్యర్థులకు ధీటుగా ప్రచారం చేస్తూ తమను గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. నల్గొండ, కోదాడ, భువనగిరి, మునుగోడు, నకిరేకల్ లాంటి చోట్లా పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. నల్గొండ, నకిరేకల్ లాంటి చోట్ల క్షేత్రస్థాయిలో తమ ఓటు బ్యాంకును కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# ఓట్ల పండుగకు ఊరు పిలుస్తోంది..!



మధిర : శాసనసభ ఎన్నికల సమరం ఊపందుకుంది. దేశవిదేశాల్లో స్థిరపడినవారిలో కొందరు ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సొంతంగా రూ.వేలు ఖర్చు చేసుకొని ఓటేసేందుకు వస్తుంటారు. మరోవైపు ప్రతి ఓటూ కీలకమనే భావనతో ప్రధాన పార్టీల అభ్యర్థులు వ్యూహాలు రచిస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఓటుహక్కు కలిగినవారు వేర్వేరు కారణాలతో ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల్లో స్థిరపడటంతో వారిని పోలింగ్ సమయానికి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

వివరాల సేకరణ ఆయా నియోజకవర్గాల పరిధిలో ఓటుహక్కు ఉండి ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, సత్తుపల్లి, ఇతర పట్టణాలు, రాష్ట్రాల్లో నివాసముంటున్న వారి వివరాలను అభ్యర్థులు సేకరిస్తున్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఓటుహక్కు కలిగిన వారిలో ద్వితీయశ్రేణి నాయకులు, పెద్ద రైతులు ఉన్నారు. వైరా, మధిర, పాలేరు, ఇల్లెందు, సత్తుపల్లి పరిధిలోని వేల కుటుంబాలు ఖమ్మంలో నివాసముంటున్నాయి. భద్రాద్రి జిల్లా చంద్రుగొండ, జూలూరుపాడు, టేకులపల్లి, గుండాల, ఇతర మండలాలకు చెందిన ప్రజలు అవసరాల నిమిత్తం కొత్తగూడెం, పాల్వంచలో ఉంటున్నారు. భద్రాచలం, మణుగూరులోనూ చుట్టుపక్కల మండలాలకు చెందిన కుటుంబాలు నివాసముంటున్నాయి. అభ్యర్థులు అలాంటి వారిపై దృష్టి సారించి పోలింగ్ రోజు అక్కడికి వచ్చి ఓటేసేలా సంప్రదింపులు జరపుతున్నారు. తమను గెలిపించాలని సెల్‌ఫోన్లలో సందేశాలు పంపుతున్నారు.

కొలువు, చదువు, పనుల నిమిత్తం..ఖమ్మం, పాల్వంచ, కొత్తగూడేనికి చెందిన ఉద్యోగులు, చదువుల నిమిత్తం యువతీయువకులు అధిక సంఖ్యలో హైదరాబాద్, విజయవాడ, వరంగల్, బెంగళూరు, పుణే, ఇతర రాష్ట్రాల్లోని ముఖ్య పట్టణాల్లో ఉంటున్నారు.

భద్రాద్రి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలు, ఖమ్మం జిల్లాలోని కొన్ని మండలాల కూలీలు హైదరాబాద్‌లోని మెట్రో, పెద్ద సంస్థలు, భవన నిర్మాణ పనుల్లో పాలుపంచుకుంటున్నారు.

వెచ్చ శ్రీలక్ష్మి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, దుబాయ్

పాల్వంచ. లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డా. ఎన్నికలు వచ్చినప్పుడు తప్పనిసరిగా సొంత ఖర్చుతో స్వస్థలానికి వచ్చి ఓటేసేందుకు ఇష్టపడతాను. గత ఎన్నికల్లో తొలిసారి ఓటేశాను. ఈసారీ ఓటుహక్కు వినియోగించుకుంటాను.

దీవీ సందీప్, సాఫ్ట్‌వేర్

మాది పాల్వంచ. ఉద్యోగరీత్యా దుబాయ్‌లో స్థిరపడ్డాను. గత ఎన్నికల సమయంలో సొంత ఖర్చుతో ఓటేసేందుకు వచ్చాను. ఈసారీ సిద్ధమయ్యాను. సరైన అభ్యర్థికి పట్టం కట్టాలని మా కుటుంబసభ్యులకూ చెబుతాను.

రవి సామినేని, తానా బాధ్యుడు, ఖమ్మం

సాఫ్ట్‌వేర్ ఉద్యోగరీత్యా అమెరికాలోని కొలంబస్‌లో ఉంటున్నాను. ఎన్నికల వేళ సొంతఖర్చుతో మనదేశానికి వచ్చి ఓటుహక్కు వినియోగించుకుంటున్నా. మంచి నేతలు ఎన్నికైతేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది.

ఉద్యోగి, లండన్

ప్రతి ఓటూ కీలకమే

ఈసారి ప్రధాన పార్టీల మధ్య రసవత్తర పోటీ ఉండటంతో ప్రతి ఓటునూ అభ్యర్థులు కీలకంగా భావిస్తున్నారు. అందుకే దూర ప్రాంతాల్లో ఉంటున్న ఓటర్లపైనా దృష్టి సారించారు. పోలింగ్ రోజున ఇక్కడికి రప్పించటానికి స్థానిక నాయకులతో చర్చలు జరుపుతున్నారు. వారిని తీసుకురావటానికి ఖర్చులు భరిస్తామని చెబుతున్నారు. ఒకే ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో కూలీలు ఉంటే వాహనాలు సమకూరుస్తామని సమాచారమందిస్తున్నారు.

రవాణా సౌకర్యం

ఇతర ప్రాంతాల్లో ఉండేవారిలో ఉన్నతశ్రేణి వారికి ఒకలా.. ఇతరులకు మరో మాదిరిగా రవాణా సౌకర్యాలు కల్పిస్తామని చెబుతున్నారు. పోలింగ్ సమయానికి వచ్చేలా రైల్వేటికెట్లు, ఏసీ బస్సు టికెట్లు, ఒకే కుటుంబంలో నలుగురు అంతకంటే ఎక్కువ ఉన్నవారి డిమాండ్ మేరకు కారు సమకూర్చేందుకూ సుముఖత వ్యక్తం చేస్తున్నారు. తమకు అనుకూలంగా ఉండేవారిని రప్పించేందుకు ఎంత ఖర్చైనా సరేనంటున్నారు. ఓటేసేందుకు వచ్చేవారికి రవాణా సదుపాయంతో పాటు డబ్బు, మద్యం తదితరాలను ఎరగా చూపుతున్నారు.

ఇదీ పరిస్థితి..

వైరా, కొణిజర్ల, తల్లాడ, చింతకాని, బోనకల్లు మండలాలకు చెందిన సుమారు 2,500 కుటుంబాలు ఖమ్మం నగరంలో పిల్లల చదువుల కోసం నివాసముంటున్నాయి. ఇలాంటి వారిని ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు యత్నిస్తున్నారు.

కొత్తగూడెం, ఖమ్మం, ఇతర పట్టణాలు, గ్రామాలకు చెందిన సుమారు 10 వేల మంది యువతీయువకులు, సంబంధీకులు బెంగళూరు, హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు. వీరే కాకుండా బీటెక్, మెడిసిన్, ఇతర ఉన్నత చదువుల కోసం ప్రధాన నగరాలకు వెళ్లిన యువత సుమారు 3వేల మంది ఉండొచ్చు. భద్రాద్రి జిల్లా గుండాల, టేకులపల్లి, ఇల్లెందు, జూలూరుపాడు మండలాలకు చెందిన సుమారు 5వేల మంది కూలీలు ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం, బోనకల్లు, మధిర, ఏన్కూరు మండలాలకు చెందిన 7వేల మంది కూలీలు విజయవాడ, హైదరాబాద్‌కు వలస వెళ్లారు. ఎర్రుపాలెం మండలంలోని ఓ గ్రామపంచాయతీకి చెందినవారే 100 మంది వరకు హైదరాబాద్, విజయవాడలో ఉన్నారంటే పరిస్థితిని అంచనా వేయవచ్చు.

# ఇక.. ఈవీఎంల వేట

హైదరాబాద్: నగరానికి అదనపు ఈవీఎంలు అవసరమవుతున్నాయి. నియోజకవర్గాల వారీగా పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య పెరగడంతో కొరత తలెత్తింది. ప్రస్తుతం.. నియోజకవర్గాల స్ట్రాంగ్ రూముల్లో ఉన్న పరికరాలతో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని.. ఇంకొన్నింటిని సమకూర్చుకోవాల్సి ఉందని అధికారులు అంచనాలను సిద్ధం చేశారు. వాటి ప్రకారం 25 శాతం రిజర్వు ఈవీఎంలతో కలిపి మొత్తం 9,354 కావాల్సి ఉంది. పెరిగిన సంఖ్యతో: అక్టోబరు 4న విడుదలైన ఓటరు తుది జాబితా ప్రకారం 3,986 పోలింగ్ కేంద్రాలుండేవి. నవంబరు 11న అనుబంధ జాబితా తోడవడంతో ఓటర్ల సంఖ్య తోపాటు పోలింగ్ కేంద్రాలు 4,119కి పెరిగాయి. నోటాతో కలిపి 16 గుర్తులకు ఒక ఈవీఎం కావాలి. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో చార్మినార్, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పుర, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో ఒక ఈవీఎం సరిపోతుంది. నాంపల్లిలో 34 మంది పోటీలో ఉండటంతో అక్కడ మూడు ఈవీఎంలు అవసరం అవుతాయి. మిగిలిన 10 స్థానాల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు చొప్పున ఈవీఎంలు కావాల్సిందే. ప్రతి నియోజకవర్గానికి 125 శాతం ఈవీఎంల (4,983) కేటాయింపు జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో మొత్తం 9,354 పరికరాలు అవసరం. ఈ లెక్కన మరో 4,371 ఈవీఎంలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది.

# శాసన సమరం.. ఆరోగ్యం కీలకం

మంచిర్యాల : తెలంగాణ శాసనసభ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల ప్రచార వేడీ పెరిగింది. విజయం సాధించాలనే కాంక్షతో పగలు, రాత్రి తేడా లేకుండా పర్యటిస్తున్నారు. కొద్ది రోజులు కష్టపడితే అయిదేళ్ల పాటు అధికారం సొంతమవుతుందని తమ ఆరోగ్యాన్ని పూర్తిగా పట్టించుకోవడం మరిచారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు, మూడు నియోజకవర్గాల్లో తప్పితే ప్రతిచోటా 50 ఏళ్లు పైబడిన వారే పోటీలో ఉన్నారు. కొన్ని చోట్ల అయితే ఏకంగా 70 ఏళ్లు దాటిన వారూ లేకపోలేదు. అయినా ప్రచారంలో నిమగ్నమై ఆరోగ్యంపై దృష్టిపెట్టడం మరిచిపోతున్నారు. విజయం కోసం కష్టపడటంలో తప్పులేదు.. కానీ తీరిక లేకుండా ఆరోగ్యం దెబ్బతినేలా చేసుకోవడం సరికాదంటున్నారు వైద్యనిపుణులు. రోజువారీ కార్యక్రమాలకు సరైన పద్ధతిలో సమయం కేటాయించుకోవడంతో పాటు సరిపడా నిద్ర, ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు.

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రస్తుత భారాస అభ్యర్థి చిన్నయ్య గురువారం ప్రచారంలో అస్వస్థతకు గురయ్యారు. కండరాలు పట్టేయడంతో ఈ సమస్య వచ్చినట్లు తెలిసింది. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకోవాల్సి వచ్చింది. వెంటనే కోలుకోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.. కానీ ఈ సమయంలో విషమ పరిస్థితికి చేరితే ఇబ్బంది పడాల్సి వచ్చేది. ప్రచారంలో పడి సమయానికి మాత్రలు వేసుకోకపోవడం, ఆహారం తీసుకోకపోవడం కూడా అస్వస్థతకు కారణమని తెలుస్తోంది.

మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావు విజయం కోసం ప్రచారం చేస్తున్న ఆయన సతీమణి, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ గత కొంతకాలంగా గ్రామాలు, పట్టణాలు అని తేడా లేకుండా ఇంటింటికి తిరుతుగూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కానీ వారం కిందట ప్రచారంలో భాగంగా ఎత్తు ఉన్న ప్రాంతాన్ని ఎక్కబోతుండగా ఇబ్బందికి గురయ్యారు. దీంతో క్లిష్ట సమయంలో ఆమె ప్రచారానికి దూరం కావాల్సి వచ్చింది.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే

ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో చాలామందికి రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉండి ఉంటాయి. వీరు ఆహారం తీసుకునే విషయంలో సమయపాలనతో పాటు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. అధిక ఉప్పు, కారం తిన్నా ఇబ్బంది పడే అవకాశముంది. మధుమేహం ఉన్నవారు తినడంలో ఏ మాత్రం ఆలస్యం చేసినా అస్వస్థతకు గురై ఆసుపత్రి బాట పట్టాల్సి వస్తుంది. ఏ వ్యాధి లేనివారు కూడా ప్రచారంలో భాగంగా కొంత నిర్లక్ష్యం చేసే అవకాశముంది. ప్రతి వ్యక్తి తప్పనిసరిగా 8 గంటలు నిద్రపోవాల్సిందే. కనీసం ఆరు గంటలైనా పడుకునేలా సమయాన్ని సర్దుబాటు చేసుకోవాలి. మాంసం, మద్యానికి దూరంగా ఉంటే మంచిది. శాకాహారంతో ప్రయోజనాలు ఎక్కువ ఉంటాయి. పప్పులు, ఆకుకూరల్లో ప్రొటీన్లు ఎక్కువగా ఉండటంతో పాటు త్వరగా జీర్ణమవుతాయి. దీంతో చురుకుదనం పెరుగుతుంది.

డా.తేజస్వీ, జనరల్ మెడిసిన్, మంచిర్యాల

నడవడం మంచిదే కానీ

ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులు నిత్యం పదుల కిలోమీటర్లు నడుస్తుంటారు. అలవాటు లేనివారు ఒకేసారి ఇలా నడవడం వల్ల సమస్యలు వస్తాయి. విశ్రాంతి తీసుకుంటూ నడుస్తూ ఉండాలి. శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలి. నిత్యం నీళ్లు, గ్లూకోజ్‌తో కూడిన నీరు, కొబ్బరిబొండాలు తాగుతూ ఉండాలి. సమతుల ఆహారం తీసుకోవాలి. ఇష్టారీతిన, వేగంగా నడుస్తుంటే కాళ్లు బెనకడం జరుగుతుంది. చెప్పులతో కాకుండా అనువైన, నాణ్యమైన బూట్లు వేసుకోవడం వల్ల అడుగులు సక్రమంగా పడతాయి. ఉదయం పూట వ్యాయామం, ధ్యానం వంటివి చేయడం వల్ల కండరాలు పట్టేయకుండా ఉంటాయి. డా.ప్రవీణ్‌కుమార్, ఆర్థో విభాగం నిపుణులు, మంచిర్యాల

# ప్రమాణాలు.. పరిష్కారాలు..

ఆసిఫాబాద్: పోలింగ్ సమయం దగ్గరపడుతున్న కొద్దీ శాసనసభ బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. గిరిజనులు ఆదివాసీలు, ఇతర వర్గాల ఓట్లు రాబట్టడానికి ఒకరిని మించి ఒకరు ఎత్తుకు పైఎత్తు వేస్తున్నారు. నమ్మకాలతో పాటు సెంటిమెంట్లతో గంప గుత్తగా మద్దతు కూడగట్టేలా చూస్తున్నారు. ఈక్రమంలో చిన్నపాటి సమస్యలు అప్పటికప్పుడు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. మహిళా సంఘాలు, కుల సంఘాల ఓటర్లను ఆకట్టుకునేలా వ్యూహాలు రచిస్తున్నారు. తిర్యాణి మండలంలోని ఎనిమిది గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. ఏటా గ్రామస్థులే చిన్నపాటి మరమ్మతులు చేసుకుని, దారిని ఏర్పాటు చేసుకుంటారు. ప్రచారానికి వచ్చిన ఓ నేత రహదారిని దుస్థితిని చూసి స్పందించారు. మరుసటి రోజు పొక్లెయిన్, బ్లేడ్ ట్రాక్టర్ పంపించడంతో గ్రామస్థులకు తాత్కాలిక రోడ్డు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఆ గ్రామస్థులు మాట్లాడుతూ.. శాశ్వతంగా రహదారి ఏర్పాటు చేసినవారికే మద్దతు ఇచ్చే అంశం ఆలోచిస్తామని పేర్కొన్నారు. గిరిజనుల ఓట్లు అధికంగా కలిగిన నియోజకవర్గంలో అభ్యర్థులు ఓటర్లతో ప్రమాణాలు చేయిస్తున్నారు. నిరంతరం పల్లెలను చుట్టేస్తున్న అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ఆదివాసీలతో మూకుమ్మడిగా ప్రమాణాలను చేయిస్తూ.. మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న దేవాలయాలు పూర్తి చేయడానికి, కొత్తవాటిని నిర్మించి ఇచ్చే విధంగా హామీలు గుప్పిస్తున్నారు. ఇచ్చిన మాటకు గిరిజనులు కట్టుబడి ఉంటారని నేతలు భావించి ఈ విధంగా చేస్తున్నారని సమాచారం. వలస ఓటర్లపై గురి..ప్రస్తుతం ఎత్తి ఏరే కాలం కావడంతో జిల్లాలోని అన్ని మండలాల నుంచి వేలాది మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. ఈ సీజన్ ముగిసే వరకు వారు అక్కడే ఉంటారు. ఈ తరుణంలో ఆయా గ్రామాల ఓటరు జాబితాలను సేకరించి, నేతలు వారికి ఫోన్లు చేస్తున్నారు. ఎంతో కొంత నగదు పంపి మచ్చిక చేసుకుంటున్నారు. పోలింగ్‌కు రెండు మూడు రోజుల ముందే రావాలని ప్రాధేయపడుతున్నారు.

అక్కడ ప్రచారం నిషేదం..ఆసిఫాబాద్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండే గుండి గ్రామంలో ఇంత వరకు ఏ పార్టీ నేతలు ప్రచారం చేయలేదు. పెద్దవాగుపై వంతెన దశాబ్దాల నుంచి అసంపూర్తిగా ఉండటంతో గ్రామస్థులు పొలిమేరలో బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు ఎవరూ ప్రచారానికి రావొద్దని, ఓట్లు అడిగే హక్కు ఎవరికి లేదని, సమస్యలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు, నేతలు అని బ్యానర్ ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఒక్క నేత కూడా ఈ గ్రామానికి వెళ్లలేదు. భాజపా ప్రచార రథం ఈ గ్రామం మీదుగా నందూప, భీంపూర్ వెళ్లే క్రమంలో కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ప్రాంతంలో ఎన్నికల హడావుడి సైతం లేదు.

# నగరానికి అభయహస్తం

హైదరాబాద్ : అధికారంలోకి వస్తే హైదరాబాద్ మహానగరంలో తాము చేపట్టే అభివృద్ధి ప్రణాళికను కాంగ్రెస్ ఆవిష్కరించింది. హైదరాబాద్ విజన్ 2030 పేరుతో రాజధానిలో చేపట్టే పనులకు అభయహస్తం పేరుతో తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో స్పష్టంగా పేర్కొన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. నగరాన్ని చుట్టేలా ఎల్బీనగర్ నుంచి బీహెచ్‌ఈఎల్ వరకు మెట్రోలైన్‌ను తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే మొదటి దశలోనే నిర్మాణం ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మరికొన్ని అభివృద్ధి పనులు, పథకాలను ప్రణాళికలో ప్రకటించారు.

ఎల్బీనగర్ నుంచి ఆరాంఘర్, అత్తాపూర్, మెహిదీపట్నం, గచ్చిబౌలి మీదుగా బీహెచ్‌ఈఎల్ వరకు కొత్తగా మెట్రో లైన్ల విస్తరణ. ఇందుకోసం కొత్తగా దాదాపు 35 కిలోమీటర్ల మేర లైన్లను నిర్మించాల్సి ఉంది.

హెచ్‌ఎండీఏ పరిధిలో మురికివాడల సమగ్ర అభివృద్ధి కోసం స్లమ్ డెవలప్‌మెంట్ అథారిటీ.

వేస్ట్ మేనేజ్‌మెంట్ సక్రమంగా నిర్వహించేందుకు రీసైక్లింగ్ యూనిట్లకు



ప్రోత్సాహకాలు

మల్టీపర్పస్ పార్కులు, ఆధునిక కబేళాల ఏర్పాటుతోపాటు నాలాల ఆధునికీకరణ

మురికివాడల పేదలకు సబ్సిడీతో కూడిన సర్వీస్ కార్డులు, ఆరోగ్య కార్డుల పంపిణీనగరపాలక, మున్సిపాలిటీ కేంద్రాల్లో బస్తీ పబ్లిక్ పాఠశాలల ఏర్పాటు. పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం. సెట్విన్ బస్సుల విస్తరణతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనఉస్మానియా ఆసుపత్రిని హెరిటేజ్‌గా గుర్తించి పూర్తిస్థాయిలో ఆధునికీకరించి పూర్వ వైభవానికి చర్యలునాంపల్లి, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లను కలుపుతూ స్కైవాక్‌ల నిర్మాణం నాలుగు మెటర్నిటీ ఆసుపత్రులు, రెండు ఈఎన్‌టీ ఆసుపత్రులు, మరో రెండు సూపర్‌స్పెషాలిటీ కంటి దవాఖానాలతోపాటు వెటర్నరీ ఆసుపత్రుల ఏర్పాటు.

# ఒకటే గ్రామం.. నియోజకవర్గాలే రెండు!

డోర్నకల్ : ఎన్నికలు ఎన్నెన్నో సిత్రాలకు వేదికగా నిలుస్తున్నాయి.. విచిత్రమైన అంశాలు వెలుగు చూస్తాయి.. ఇలాంటి కోవకే చెందిన కొన్ని గ్రామాలు రెండు నియోజకవర్గాల పరిధిలో ఉండి ఆసక్తి కలిగిస్తున్నాయి. గ్రామం ఒక్కటైనా.. సరిహద్దు లెక్కల నేపథ్యంలో రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్నాయి. ఇళ్లు ఎదురెదురుగా ఉన్నా నియోజకవర్గాలు మాత్రం వేర్వేరుగా ఉన్నాయి. రహదారి ఒక్కటే వారి మధ్య సరిహద్దు. ఒక పార్టీ నుంచి ఇద్దరేసి అభ్యర్థులు ప్రచారం చేయడం ఆసక్తి కలిగిస్తోంది.

రెండు జిల్లాల వారధి

డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని లచ్యాతండా రెండు జిల్లాల వారధి. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విస్తరించి ఉంది. జనాభా 340 పైగా ఉంటుంది. రెండు జిల్లాల్లో ఒకే పేరుతో పిలుస్తారు. గ్రామం ఎడమవైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని లచ్యాతండా కింద 25 ఇళ్లు ఉన్నాయి. కామేపల్లి మండలంలో ఉంది. తాళ్లగూడెం



పోలీసుస్టేషన్ పరిధిలో ఉంది. ఇల్లెందు నియోజకవర్గం కింద విస్తరించిన ప్రాంతమిది. కుడివైపు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పురపాలిక పరిధిలోని లచ్యాతండాలో ఉంది. 120 గృహాలుంటాయి. ఈ ప్రాంతం డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో ఉంది.

ఎర్రమట్టి తండాలోనూ..

డోర్నకల్ పురపాలిక పరిధిలో ఉన్న ఎర్రమట్టితండా పరిస్థితి భిన్నంగా ఉంటుంది. రహదారికి ఎడమ వైపు ఉన్న 30 ఇళ్లు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని ఎర్రమట్టి తండాలో ఉన్నాయి. అవతల వైపు 100కు పైగా ఉన్న ఇళ్లు మహబూబాబాద్ జిల్లా గార్ల మండల పరిధిలో ఉన్నాయి. ఇల్లెందు నియోజకవర్గంలో ఉంది. ఈ తండాలోని కొంత భాగాన్ని రాజుతండాగా, మరికొంత భాగాన్ని బిక్కితండాగా పిలుస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉండగా 280పైగా జనాభా ఉంది.

గ్రామం ఒక్కటే..

బయ్యారం మండలంలోని లక్ష్మీనర్సింహాపురం గ్రామంలోని ఈ వీధిలో ఎడమ పక్కన ఉన్న ఇళ్లన్నీ ఇల్లెందు నియోజకవర్గంలోనివి కాగా కుడి వైపున ఉన్నవి మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉన్నాయి. ఎదురెదురుగా కలిసి ఉంటున్న ఈ కుటుంబాలు ఓటువేసే సమయంలో మాత్రం ఎవరి ప్రాంత ఎమ్మెల్యే అభ్యర్థికి వారు ఓటేస్తారు. ఈమేరకు ఎన్నికల ప్రచారం సమయంలోనూ గ్రామంలో అన్నీ పార్టీలకు చెందిన ఇద్దరు అభ్యర్థులు గ్రామంలో తిరిగి ఓట్లను అభ్యర్థిస్తారు.

మహబూబాబాద్‌లో 'బొడ్లాడ'

దంతాలపల్లి మండలంలోని 17 గ్రామాల్లో బొడ్లాడ మినహా మిగితావి డోర్నకల్ శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. బొడ్లాడ మాత్రం మహబూబాబాద్‌లో ఉండగా గ్రామంలో 1,581 ఓట్లు ఉన్నాయి. ఈ గ్రామం గతంలో నెల్లికుదురు మండలంలో ఉండేది. దంతాలపల్లి మండలంగా ఆవిర్భవించాక బొడ్లాడ గ్రామాన్ని అధికారులు డోర్నకల్ నియోజకవర్గంలోని నూతన మండలంలో కలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికల్లో మాత్రం డోర్నకల్ పరిధిలో ఓటు వినియోగించుకుంటారు. శాసనసభ ఎన్నికల్లో మాత్రం మహబూబాబాద్ స్థానానికి ఓటు వేస్తారు.

# అన్నా.. ఇప్పుడే ఎవరో వచ్చారే!



హైదరాబాద్ : నగరంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒకరిపై మరొకరు పైచేయి సాధించేందుకు వివిధ అస్త్రాలు ప్రయోగించుకుంటున్నారు. కీలక నియోజకవర్గాల్లో ప్రత్యర్థుల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు గుట్టుగా ఏర్పాట్లు చేసుకున్నారు. తమ అనుచరులను రంగంలోకి దింపి వారి నివాసం వద్ద జరిగే ప్రతి సంఘటనపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నారు. దానికి తగినట్టుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారు. ఇటీవల కొన్ని నియోజకవర్గాల్లో ఆయా పార్టీల అభిమానుల మధ్య గొడవలు తలెత్తినపుడు ఈ నిఘా గుట్టు వెలుగు చూసింది.

ఫొటో తీయాల.. గ్రూపులో వేయాల

ప్రధాన పార్టీల మధ్య రసవత్తర పోటీతో ఓటరు నాడి పట్టుకోవటం సవాలుగా మారింది. నియోజకవర్గంలో సీటు ఆశించి భంగపడిన నేతలు, నాయకుల మాటలతో అలకబూనిన అనుచరులు ఇతర పార్టీ కండువాలు కప్పుకొంటున్నారు. పార్టీలు, అభ్యర్థులతో విభేదించిన ప్రధాన అనుచరులు, ఓటింగ్‌పై ప్రభావం చూపగల కాలనీలు, కుల సంఘాల నేతలను ముందుగానే పసిగట్టేందుకు పలువురు అభ్యర్థులు వేగులను ఏర్పాటుచేసుకున్నారు. ప్రత్యర్థి పార్టీకి చెందిన అభ్యర్థులు, ప్రధాన అనుచరుల నివాసాల వద్ద పాగా వేసి కొత్త వ్యక్తులు వచ్చినపుడు ఫొటోలు తీసి.. వాట్సాప్ గ్రూపుల్లో వేయడం వీరి బాధ్యత. కీలక నాయకులు వచ్చినప్పుడు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలి. స్థానికులైతే గుర్తించే అవకాశం ఉండటంతో బయటి వాళ్లను రప్పించి వసతి ఏర్పాటు చేశారు. అట్నుంచి వచ్చే సమాచారం ఆధారంగా ప్రత్యర్థి పార్టీలో వ్యతిరేకులను ముందుగానే కలసి ఒప్పందం చేసుకుంటున్నారు. తమ పార్టీ కండువా కప్పి ప్రచారానికి వినియోగించుకుంటున్నారు. ఇటీవల జూబ్లీహిల్స్ పరిధిలో సుమారు 10 వేల ఓటర్లపై ప్రభావం చూపే నాయకుడు పార్టీ మారబోతున్నాడనే సమాచారం ప్రధాన పార్టీ నేత ఒకరు ముందుగానే గుర్తించినట్టు సమాచారం. రాజేంద్రనగర్ పరిధిలో ప్రస్తుతం పోటీలో ఉన్న ఓ పార్టీ అభ్యర్థి ఇంటి వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తచ్చాడటం, తమ నాయకుడి ప్రచారంలో తిరుగుతూ ఫొటోలు, వీడియోలు తీయటం అనుచరులు గుర్తించి గొడవకు దిగినట్టు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఒకరి రహస్యాలను మరొకరు తెలుసుకునేందుకు నమ్మకస్తులను నియమించుకోవటం సాధారణమని ఓ పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. ఫొటోలు, వీడియోలు తీసి షేర్‌చేయటం మాత్రం నేరమని హెచ్చరించారు.

# ఎత్తుకు పైఎత్తు.. విజయానికి కసరత్తు



తాండూరు : శాసన సభ ఎన్నికలకు పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో తాండూరు నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్ణీత గ్రామాలను చుట్టేస్తున్నారు. ప్రత్యర్థుల తీరును గమనిస్తూ ఎత్తుకు పైఎత్తులు వేస్తూ వ్యూహరచన చేస్తున్నారు. ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు 'నువ్వా.. నేనా' అన్నట్లు ప్రచారం నిర్వహిస్తే స్వతంత్ర అభ్యర్థులు మాత్రం తమ దైన శైలిలో ఓటర్లను ఆకర్షించే పనిలో నిమగ్నమయ్యారు.

సొంత మ్యానిఫెస్టో జతచేశారు భారత రాష్ట్ర సమితి (భారాస) అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. నామ పత్రాల దాఖలుకు ముందు రెండు దఫాలుగా నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను చుట్టేశారు. తాండూరు పట్టణం, పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, తాండూరు మండలాలకు చెందిన కార్యకర్తలు, ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా సభలు నిర్వహించారు. నామపత్రాల ఉపసంహరణ ముగిసిన ఈనెల 15న ఎన్నికల్లో పోటీ చేసే ప్రత్యర్థులు ఎవరనే విషయం తేలి పోవడంతో ప్రచార సరళని వేగం చేశారు. రాష్ట్ర పార్టీ రూపొందించిన మ్యానిఫెస్టోకు తోడు తాను 20 అంశాలతో సొంతంగా రూపొందించుకున్న మేనిఫెస్టోతో కూడిన కర పత్రాలను ఇంటింటికీ చేరేలా కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు.

శ్రేణులను అప్రమత్తం చేశారు

రేపటి ప్రచారానికి సంబంధించి ఈరోజు సాయంత్రానికే శ్రేణులను రోహిత్‌రెడ్డి అప్రమత్తం చేసి నిర్ణీత గ్రామాల్లో ప్రచారం విజయవంతంగా ముగిసేలా వ్యవహారం నెరపుతున్నారు. మరోసారి విజయం సాధిస్తే ఐదేళ్లు సేవకుడిగా పనిచేస్తానని వివరిస్తున్నారు. అవకాశం దొరికిన ప్రతిసారి ప్రధాన ప్రత్యర్థిగా భావిస్తున్న కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా కుల సంఘాలు, యువజన సంఘాలతో నిర్ణీత ప్రదేశాల్లో ప్రత్యేకంగా సమావేశమై ఎన్నికల్లో మద్దతు కోరుతున్నారు.

గందరగోళంనుంచి బయటపడి..

తాండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బుయ్యని మనోహర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. పార్టీ–బీ ఫాం చేతికి అందక ముందు ఉన్న గందర గోళ పరిస్థితిని ఇప్పుడు అధిగమించారు. పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకు వచ్చారు. ఇదే సమయంలో తాను స్థానికుడినే..స్థానికేతరుడిని కాను. నా ఇల్లు తాండూరులోనే ఉంది. వ్యాపారాలు కూడా ఇక్కడే చేశాను అంటూ ప్రజలకు వివరిస్తున్నారు. నామ పత్రం దాఖలు చేయడానికి ముందు పీసీసీ అధ్యక్షుడు రేంవత్‌రెడ్డితో తాండూరులో సభను నిర్వహించారు. నామ పత్రం దాఖలు సమయంలో తాండూరులో జన సమీకరణ చేసి ర్యాలీ నిర్వహించారు. భారాసలో అసంతృప్తితో ఉన్న నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేలా రాజకీయం నెరిపారు.

తొలిసారిగా దిగినా కేడర్‌ను కూడగట్టుకున్నారు

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థిగా బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తొలిసారిగా పోటీ చేస్తున్నారు. వాహనంపై ఏనుగు గుర్తును ఊరేగిస్తున్నారు. నాలుగు ప్రచార రథాలను గ్రామాల్లో తిప్పుతున్నారు. ముఖ్యమైన కేడర్‌తో కలిసి నిర్ణీత గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. బీఎస్పీకి ఆకర్షితులై వచ్చే వారిని పార్టీలో చేర్చుకుంటున్నారు.

అటు అభిమానులు, ఇటు భాజపా తోడ్పాటు

తాండూరులో భాజపా పొత్తుతో జనసేన అభ్యర్థిగా రాష్ట్ర జనసేన ఇన్‌ఛార్జి నేమూరి శంకర్ గౌడ్ పోటీ చేస్తున్నారు. సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేరును ప్రచారంలో పదే పదే ప్రస్తావిస్తూ అభిమానుల ఓట్లను కొల్లగొట్టేలా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం తాండూరు పట్టణంలో బైకు ర్యాలీతో ప్రచారం ప్రారంభించారు. మొదట్లో అసంతృప్తిగా ఉన్న భాజపా శ్రేణులు కాస్త ఆయనకు మద్దతుగా కలిసి రావడంతో ప్రచార సరళి వేగం పుంజుకుంటోంది. తమ గుర్తు గాజు గ్లాసు అంటూ వివరించి ఓట్లు పొందేలా ప్రచారం చేస్తున్నారు.

# పనికి రాం.. ప్రచారానికే పోతాం..!

నాంపల్లి : తెలంగాణ ప్రజలు పండగలు, పర్వదినాలతో పులకరించి పోతున్నారు. దసరా, దీపావళి మరువక ముందే ఇప్పుడు ఓట్ల పండగ ఊరిస్తుండటంతో పనులన్నీ మానేసి ప్రచారంలో మునిగిపోతున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రోజు వారి వ్యవసాయ, గృహ నిర్మాణ, పరిశ్రమలల్లో పనులకు వెళ్లే కూలీలు, కార్మికుల సంఖ్య అమాంతం తగ్గిపోయింది. ఇందుకు కారణం కూలీలను ప్రచారానికి వినియోగించుకోవడమేనని రైతులు, పరిశ్రమల ప్రతినిధులు చెబుతున్నారు. దీంతో గ్రామాల్లో వ్యవసాయ కూలీల కొరతతో కర్షకులు ఇబ్బందులు పడుతుండగా.. పట్టణాల్లో పరిశ్రమల్లో ఉత్పత్తి తగ్గించుకునే పరిస్థితి ఏర్పడుతుందని పారిశ్రామికవేత్తలు పేర్కొంటున్నారు. కూలీల కొరతతో పల్లెలు, పట్టణాల్లో గృహ నిర్మాణ పనులూ మందగించాయి.

ఇతర రాష్ట్రాల కూలీలతో..

ప్రస్తుతం పత్తి, వరి పంటలు చేతికి రావడంతో రైతులంతా పత్తి తీసే పని, వరి కోతల్లో పనుల్లో నిమగ్నమయ్యారు. నెల రోజులుగా ఎన్నికల హడావుడి ప్రారంభం కావడంతో కూలీల కొరత వారిని వేధిస్తోంది. గ్రామాల్లో ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు ప్రచారానికి వెళ్తే రూ.300 గిట్టుబాటు అవుతుండటంతో పొద్దంతా పొలంలో పనిచేసేందుకు కూలీలు నిరాసక్తత కనబరుస్తున్నారు. గ్రామంలో ప్రచారం ఉందంటే రాజకీయ నాయకులు ఒక రోజు ముందుగానే కూలీలను మాట్లాడుకొంటున్నారు. ఇక్కడి కూలీలు ప్రచారంలో పాల్గొంటుండటంతో చేసేదేమీ లేక ఆంధ్రప్రదేశ్ నుంచి వ్యవసాయ కూలీలను రప్పిస్తున్నారు. నాంపల్లి మండలంలో కర్నూలు, ప్రకాశం, మాచర్లకు చెందిన సుమారు 500 మంది కూలీలు వివిధ గ్రామాల్లో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకొని పత్తి చేలల్లో పనులు చేస్తున్నారంటే ఎన్నికల ప్రచార ప్రభావం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. నాంపల్లి మండలం గట్లమల్లేపల్లిలో పత్తితీసే పనులకు 40 మంది కూలీలతో వచ్చామని ప్రకాశం జిల్లా ఎర్రగుంటపాలెంకు చెందిన మేరీబాబు చెప్పారు.



ఎన్నికలు ముగిసేవరకు తిప్పలే...!

ఎన్నికల సందర్భంగా పట్టణాల్లో ప్రచారంతో పాటు ముఖ్య నేతలు వచ్చినప్పుడు జనసమీకరణకు కార్మికులను వినియోగించుకుంటున్నారు. ఇదే సమయంలో అడ్డా కూలీలకూ విపరీతమైన డిమాండ్ నెలకొంది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించే సమయంలో సుమారు 40 శాతం కార్మికులు సొంతూళ్లకు వెళ్తుంటారు. ఇప్పుడు ఆ స్థాయిలో కాకపోయినా కొంత కూలీల కొరత నెలకొందని పలువురు పేర్కొంటున్నారు. ఏదేమైనా ఎన్నికల జాతర ముగిసే వరకు వ్యవసాయ, నిర్మాణ రంగం, పరిశ్రమల్లో పని చేసే కూలీల కొరత తప్పేలా లేదని ఆయా రంగాల నిపుణులు చెబుతున్నారు.

పరిశ్రమలకూ పరేషాన్..ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో రైస్ మిల్లులు, రసాయన, చిన్న తరహా పరిశ్రమలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఆయా పరిశ్రమల్లో నిత్యం పనులు చేసే కార్మికులు 25 శాతం వరకు ఉంటారు. వీరు ఏ పరిశ్రమకు శాశ్వతంగా వెళ్లరు. గుత్తేదార్లకు అందుబాటులో ఉండి అవసరానికి తగిన విధంగా వివిధ పరిశ్రమలు, రైస్ మిల్లుల్లో విధులకు వెళ్తుంటారు. వీరిలో కొందరికి రోజువారిగానే డబ్బులు చెల్లిస్తుంటారు. అటువంటి వారిని ప్రస్తుతం రాజకీయ పార్టీలు ప్రచారానికి వినియోగించుకుంటున్నారు. కొన్ని చోట్ల గుత్తేదారు ద్వారానే వారిని రప్పించుకుంటున్నట్లు కొందరు చెబుతున్నారు. రోజు వారి కూలీతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన సౌకర్యం సైతం పార్టీల వారు కల్పిస్తున్నారు. మద్యం అలవాటు ఉన్నవారికి ఏర్పాటు చేస్తుండటంతో విధులకు డుమ్మా కొడుతున్నారు. దీంతో బిహార్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, ఇతర రాష్ట్రాల కార్మికులతో ఉత్పత్తి కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

# పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

సిరిసిల్ల : జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులకు శిక్షణ తరగతులు పూర్తి చేశారు. పోలింగ్ సమయంలో ఎదురయ్యే సమస్యలను వివరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. ఓటరు జాబితా తయారీతో పాటు పోలింగ్ స్లిప్పులను బూత్‌లెవల్ అధికారులు పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో 547 మంది బీఎల్‌వోలు ఉండగా వారు తమ పరిధిలోని ఓటర్లకు ఓటరు స్లిప్పులను అందజేస్తూ సంబంధిత రిజిష్టరులో సంతకాలు తీసుకుంటున్నారు. మరోవైపు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల్లో చర్యలు చేపట్టారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 287, వేములవాడ నియోజకవర్గంలో 260 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 4,66,677 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్



కేంద్రాల్లో ఓటర్లతో పాటు అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం, శౌచాలయాల ఏర్పాటు, ర్యాంపులు లేని కేంద్రాల్లో కొత్తగా ర్యాంపులను నిర్మించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత జిల్లాలోని 547 పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ అధికారులు పరిశీలించి కనీస వసతులపై జిల్లా యంత్రాంగానికి నివేదికలు సమర్పించారు. అందులో 198 పోలింగ్ కేంద్రాల్లో కొన్ని వసతులు సక్రమంగా లేవని గుర్తించారు. అధికారులు చొరవ తీసుకొని వాటిలో 157 పోలింగ్ కేంద్రాల్లో వసతులను మెరుగుపరిచారు. మిగతా 41 పోలింగ్ కేంద్రాల్లో వసతులను సాధ్యమైనంత త్వరగా మెరుగుపరచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. దీంతో ఆయా కేంద్రాల్లోనూ సదుపాయాలు కల్పించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సదుపాయం, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంపులను నిర్మించారు. ఓటర్లకు సహాయం చేయడానికి బూత్ లెవల్ అధికారులతో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

వివరాల నమోదు..

జిల్లాలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రం సంఖ్యతో పాటు నియోజకవర్గం పేరు, బీఎల్‌వో పేరు, వారి ఫోన్ నంబర్, సూపర్‌వైజర్ ఫోన్ నెంబర్‌ను ఎన్నికల అధికారులు రాయించారు. ఒక్కో పాఠశాలలో రెండు నుంచి మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం దగ్గరకు వెళ్లిన తర్వాత ఓటర్లు ఇబ్బంది పడకుండా పోలింగ్ స్లిప్పుల మీద ఉన్న సంఖ్య, బీఎల్‌వో పేరు, ఫోన్ నంబరు ఆధారంగా ఓటు వేసే కేంద్రాన్ని సులభంగా గుర్తించడానికి వీలుగా వీటిని ఏర్పాటు చేశారు.

# ముక్కతో.. భోజనం

సూర్యాపేట : శాసనసభ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. అభ్యర్థి వెంట నిత్యం వందలాది మంది ప్రచారం చేస్తున్నారు. వారికి ఉదయం చాయ్ దగ్గరి నుంచి అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం చాయ్ తదితర ఖర్చు భరించాల్సి వస్తోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం చేసే సమయంలో తమ వెంటే వంట మనుషులను సైతం తీసుకెళ్తూ ప్రత్యేకంగా వంటలు వండిస్తూ ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ హెూటళ్లు ఉండటంతో తమకు నచ్చిన ఆహారాన్ని ముందుగానే ఆర్డర్ ఇచ్చి తయారు చేయించుకుంటున్నారు. దీంతో పట్టణ ప్రాంతాల్లో ఆయా వ్యాపారాలకు డిమాండ్ బాగా పెరిగింది.

రూ.లక్షల్లో వ్యాపారం

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో ప్రధాన, ఇతర పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యుల వెంట తిరిగే అనుచరులు, నాయకులు, కార్యకర్తలకు అన్ని వేళలా భోజనం తయారు చేయాలంటే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. వంటలు సరిగా లేకుంటే ప్రచార పర్వంలో పాల్గొనే నాయకులు తినలేని పరిస్థితి ఉంటుంది. రోజూ కూరగాయల కొనుగోళ్లు, తరలింపు, వంట మనుషులను పురమాయించడం, వండించడం పెద్దపని. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధిక సంఖ్యలో హెూటళ్లకు బిర్యానీ కోసం ఆర్డర్లు ఇస్తున్నారు. ఒకేసారి అధిక మొత్తంలో ఆర్డర్ ఇస్తే తక్కువగానే డబ్బులు తీసుకునే అవకాశం ఉంటుంది. ఒక మనిషికి సరిపోయే బిర్యానీకి రూ.120 నుంచి రూ.150 వరకు హెూటల్ నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. ఎవరికి వారి ప్యాకెట్ అందజేస్తే వడ్డించే కష్టాలూ ఉండవు. దీంతో 12 నియోజకవర్గాల్లో రోజు వేల సంఖ్యలో బిర్యానీ పొట్లాలు అమ్ముడవుతున్నాయి. మధ్యాహ్నం ఏ బిర్యానీ సెంటర్ చూసినా జనాలతో కిక్కిరిసి కనపడుతుండటం వ్యాపారం ఏస్థాయిలో జరుగుతుందో తెలుపుతోంది. పట్టణ ప్రాంతాల్లో కొన్ని పెద్ద హెూటళ్లలో రోజూ రెండు వేల నుంచి మూడు వేల వరకు చికెన్ బిర్యానీల పొట్లాల విక్రయాలు పెరిగాయని నిర్వాహకులు చెబుతున్నారు. ఒక్కో దానికి రూ.120 చొప్పున లెక్కేసినా ఒక హెూటల్‌కు సుమారు రూ.3.60 లక్షల వరకు ఆదాయం పెరిగినట్లు తెలుస్తోంది. వీటితోపాటు మటన్, రొయ్య బిర్యానీలూ వెయ్యిలోపు ఆర్డర్లు వస్తున్నాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. బిర్యానీలు లేకపోతే ప్రచారానికి రావడం లేదని పలు పార్టీల అభ్యర్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.పోలింగ్ స్లిప్పులతో మార్గదర్శకాల ప్రతుల పంపిణీఈ నెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్లకు పోలింగ్ స్లిప్పులను పంపిణీ చేసేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి ఓటరుకు స్లిప్పుతోపాటు పలు సూచనలతో కూడిన 12 పేజీల ఓటరు గైడ్‌ను పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా జారీ అయిన ఈ గైడ్‌లు ఇప్పటికే తహసీల్ కార్యాలయాలకు చేరాయి. ఓటరు జాబితాలో పేరు నమోదు, తనిఖీ చేసుకునేందుకు అవసరమైన వెబ్‌సైట్ చిరునామా, టోల్‌ఫ్రీ నంబరు, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, ఓటరు సహాయ కేంద్రం, మొబైల్ యాప్, తపాల బ్యాలెట్ విధానం గురించి ఇందులో వివరించారు. ఓటు వేయడానికి వెళ్లే ముందు పాటించాల్సిన సూచనలు, పోలింగ్ కేంద్రంలో ఐదు దశల్లో పోలింగ్ ప్రక్రియ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో ఓటు వేసే విధానం, సీ–విజిల్ యాప్, ఓటరు ప్రతిజ్ఞ అంశాలతో పొందుపరిచిన మార్గదర్శకాలను పంపిణీ చేస్తున్నారు.

# భానుడి ప్రతాపం.. బిల్లుల భారం

గోదావరిఖని : అధిక ఉష్ణోగ్రతలు అందరిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటి నమోదవుతున్నాయి. వేసవి తాపం నుంచి తప్పించుకోవడానికి ప్రజలు కూలర్లు, ఏసీలు వినియోగిస్తున్నారు. ఒకప్పుడు ఉన్నత వర్గాలకే పరిమితమైన ఏసీలు ప్రస్తుతం అందరికి అందుబాటులో వచ్చాయి. నెలవారి కిస్తీల రూపంలో చెల్లించే వెసులుబాటు రావడంతో కొనుగోలు శాతం పెరిగింది. అధిక మంది శీతలోపకరణాలు వాడుతుండటంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి. మార్చి మాసంతో పోల్చితే ఏప్రిల్‌లో బిల్లులు గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. విద్యుత్తు వినియోగంలో ఒక్క యూనిట్ పెరిగిన ఛార్జీలు పెరిగినా బిల్లులో భారీ వత్యాసం వస్తుంది. శ్లాబ్ మారి బిల్లు అమాంతం పెరుగుతుంది. వేసవిలో శీతలోపకరణాలు వాడుతుండడంతో బిల్లులు ఎక్కువ మొత్తంలో వస్తున్నాయి. గృహ వినియోగదారులకు శ్లాబ్-1(ఏ) కింద 0-50 యూనిట్లకు రూ. 1.95, 51-100 యూనిట్లకు రూ. 3.10 వసూలు చేస్తున్నారు. 50 యూనిట్లలోపు వారు కస్టమర్ ఛార్జీ కింద రూ. 40, వంద యూనిట్లు దాటిన వారు రూ. 70 అదనంగా తీసుకుంటున్నారు. ఒక యూనిట్ పెరిగినా శ్లాబ్ మారుతుంది. వంద యూనిట్లకు ఒక యూనిట్ పెరిగినా శ్లాబ్-1(బి)కింద 0-100 వరకు రూ. 3.40, 101-200 వరకు రూ. 4.80లకు పెరుగుతుంది. ఇదే సమయంలో కస్టమర్ ఛార్జీ రూ. 90 వేస్తున్నారు. ఇలా వినియోగదారుడిపై భారం పడుతోంది. వేసవిలో అధిక గృహ వినియోగదారులు 200కు పైగా యూనిట్లు వినియోగిస్తున్నారు. ఒక యూనిట్ మారినా లెక్క మారుతోంది. శ్లాబ్-1(బి)(??)కింద లెక్క తీస్తూ 0-200 యూనిట్లకు ఒక్కో యూనిట్‌కు



రూ. 5.10 వసూలు చేస్తున్నారు. ఇదే సమయంలో కస్టమర్ ఛార్జీని రూ. 100కు పెంచేస్తున్నారు. 201-300 యూనిట్లకు రూ. 7.70లు, ఇలా కరెంటు బిల్లులు పెరుగుతున్నాయి.

**అనూహ్యంగా పెరిగి..**

ఉమ్మడి జిల్లాలో గృహ విద్యుత్తు వినియోగం అనూహ్యంగా పెరిగింది. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లిలో మార్చి నెలలో పరిశీలిస్తే ఒక నెలలో 56.96 మిలియన్ యూనిట్లు కాల్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ. 2638.56 లక్షలు విద్యుత్తు సంస్థకు కరెంటు బిల్లుల రూపంలో చెల్లించారు. ఏప్రిల్‌లో విద్యుత్తు వినియోగం పెరిగింది. ఉమ్మడి జిల్లాలో గృహ వినియోగదారులు మార్చితో పోల్చితే అధికంగా కాల్చుతూ.. 77.39 మిలియన్ యూనిట్లు ఖర్చు చేశారు. దీని విలువ రూ. 3738.07 లక్షలు. ఒక నెలకే రూ. 1099 లక్షలు అదనంగా చెల్లించారు. ఈ గణాంకాలను చూస్తే ఉమ్మడి జిల్లా ప్రజలు శీతలోపకరణాలను ఆశ్రయిస్తున్నారన్న విషయం అర్థమవుతోంది. మే నెలలో వినియోగం మరింత పెరిగింది. బిల్లులు తడిసి మోపడుకానున్నాయి.

**రెండింతల బిల్లు వచ్చింది**

వేసవిలో ఏసీ ఉపయోగిస్తే రెండింతల బిల్లు వచ్చింది. సాధారణ సమయాల్లో రూ. 1110 బిల్లు వస్తే, ప్రస్తుతం రూ. 2215 వచ్చింది. పెరిగిన ఉష్ణోగ్రతలకు ఎక్కువ సమయం ఏసీలను వాడాల్సి వస్తోంది. కరెంటు బిల్లు మోత మోగుతోంది.పీవీ మాధవరాజు

# లారీల కొరత.. కేంద్రాల్లో నిలిచిన ధాన్యం సేకరణ

సారంగాపూర్ : ధాన్యం సేకరణ జాప్యంతో రోజుల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ఉండాల్సి వస్తోంది. సారంగాపూర్ సహకార సంఘ పరిధిలోనే దాదాపు 20 వేల తూకం వేసిన సంచుల నిలువలు పేరుకుపోయాయి. కొద్ది రోజులుగా సరిగా లారీలు కేంద్రాలకు రాకపోవడంతో రైతుల ఒత్తిడి మేరకు ధాన్యం తూకం వేసి ఉంచడంతో నిలువలు అలాగే ఉండిపోతున్నాయి. సారంగాపూర్ సహకార సంఘ పరిధిలో 17,900 సంచులు ఉండగా ఇందులో ఒక్క ధర్మనాయక్ తండా కొనుగోలు కేంద్రంలోనే 5,100 సంచులు ఉ



న్నాయి. భీంరెడ్డిగూడెం, పోతారంలో 3 వేల చొప్పున, వడ్డెరకాలనీలో 950, రంగపేటలో 1,880, సారంగాపూర్‌లో 2 వేలు, బట్టపల్లిలో 850, లచ్చక్కపేటలో 1,120 సంచులలో తూకం వేసి నిలువ ఉంచారు.

**సంచికి రూ. 2 ఇస్తేనే కేంద్రాలకు లారీలు**

నిత్యం లారీలు రాకపోవడంతో రైతులు కేంద్రాలలో ధాన్యం విక్రయించుకునేందుకు అవస్థలు పడాల్సి వస్తోంది. లారీల డిమాండ్ ఉండడంతో లారీల డ్రైవర్లు సంచికి రూ. 2 చొప్పున అందిస్తేనే వస్తామంటూ డిమాండ్ చేయడంతో అదనంగా చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికే మిల్లర్లు వివిధ రకాల కొర్రీలు పెట్టడంతో అదనంగా సంచికి 3 కిలోల చొప్పున పంపించాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. తేమశాతం పూర్తిగా పడిపోవడమే కాకుండా రోజుల తరబడి కేంద్రాల్లో ధాన్యం నిలువ చేసేందుకు అద్దెకు తీసుకున్న కవర్లు (పట్టాలు) డబ్బులు చెల్లించాల్సి వస్తుందని వాపోయారు. అధికారులు మిల్లర్ల ఇబ్బందులతోపాటు లారీలను కేంద్రాలకు ప్రత్యేకంగా పంపించేలా చూడాలని రైతులు వేడుకుంటున్నారు.

# వయోభారంతోనే అంగన్‌వాడీ విధులు



పెద్దపల్లి : మాతా శిశు సంరక్షణ, సంక్షేమంలో అంగన్‌వాడీల పాత్ర కీలకం. తక్కువ జీతంతో ఉద్యోగం ప్రారంభించే ఉపాధ్యాయినులు, సహాయకులు విశ్రాంత జీవనంలో ఎలాంటి వృత్యంతర ప్రయోజనాలు (రిటర్మెంట్ బెనిఫిట్స్) అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఐసీడీఎస్ ప్రారంభమై 43 ఏళ్లు దాటింది. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు అందిస్తూ ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా అందేలా పర్యవేక్షించే అంగన్‌వాడీ సిబ్బందికి వృత్తి అనంతరం ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు అందించడం లేదు.

**సాంకేతిక మెలకువలు తెలియక..**

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పారదర్శకంగా సరకుల పంపిణీ, పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చరవాణులు, ట్యాబ్‌లు అందిస్తోంది. పోషణ్ ట్రాకర్, న్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం (ఎన్‌ఎచ్‌టీఎస్) యాప్‌లతో పాటు రోజూ సరకు నిల్వలు, కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలన్నింటినీ అంతర్జాలంలో నమోదు చేయాల్సి ఉంటుంది. సాంకేతిక అటెండెన్స్ నమోదులో దోషాలు, నెట్‌వర్క్ సమస్యలు, నమోదులో ఇబ్బందులు వెరసి సిబ్బందికి తలనొప్పిగా మారింది.

ఇదీ పరిస్థితిజిల్లావ్యాప్తంగా మొత్తం 701 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు, 5 మినీ కేంద్రాలున్నాయి. ఇందులో 60 ఏళ్లు దాటిన ఉపాధ్యాయినులు 12 మంది, సహాయకులు 20 మంది వరకు ఉన్నారు. 4,322 మంది గర్భిణులు, 4481 మంది బాలింతలు, నవజాత శిశువుల నుంచి 6 సంవత్సరాల్లోపు పిల్లలు 27,788 మంది కలిపి మొత్తం మాతా, శిశువులు 36,591 మందికి సరైన పౌష్టికాహారంతో పాటు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యా బుద్ధులు అందుతున్నాయి. జిల్లాలోని 706 కేంద్రాల్లో 690 మంది ఉపాధ్యాయినులు పని చేస్తుండగా 16 పోస్టులు ఖాళీలున్నాయి. ఇవే కేంద్రాల్లో 608 సహాయకులు పని చేస్తుండగా 98 పోస్టులు ఖాళీలున్నాయి. ఇందులో కొందరు మృతి చెందగా మరికొన్ని పోస్టులు భర్తీ చేయలేదు. గతంలో 7వ తరగతి ఉత్తీర్ణత సాధించిన మహిళలను తాత్కాలికంగా అంగన్‌వాడీ విధుల్లోకి తీసుకున్నారు. ఆ తర్వాత వారు పదో తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి ఫుల్ టైం టీచర్లతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయురాళ్లు, సహాయకులు ఉద్యోగ విరమణ వయసు దాటిన తర్వాత కూడా గత్యంతరం లేని పరిస్థితుల్లో విధులకు హాజరవుతున్నారు. కొంత మంది వయోభారం, అనారోగ్య సమస్యలతో విధులకు హాజరు కాలేక, రోజూ ఇంటి నుంచి కేంద్రానికి రాకపోకలు సాగించలేక సతమతమవుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోకపోతున్న నేపథ్యంలో కొత్తతరానికి విధులు కేటాయించాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న మహిళలు గౌరవప్రదమైన ఉద్యోగ విరమణ కావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవాలనుకునే అంగన్‌వాడీ ఉపాధ్యాయినులకు ప్రభుత్వం గౌరవ పారితోషికం రూ. 60 వేలు ఇస్తుండగా, సహాయకులకు రూ. 30 వేలు ఇస్తోంది. అదనంగా ప్రయోజనాలు కల్పించాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

# సెలవులు.. సాంకేతిక విద్యకు నెలవులు



గోదావరిఖని : పదో తరగతి నుంచి మొదలుకొని డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుకునే పిల్లలు కంప్యూటర్ శిక్షణలో రాణిస్తూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ రోజుల్లో ప్రతి తరగతిలో కంప్యూటర్‌కు సంబంధించిన పాఠ్యాంశాలు ఉండటంతో పాటు ప్రత్యేక విభాగాలు ఉంటున్నాయి. పాఠశాలలు, కళాశాలల్లో పుస్తకంలోని అంశాలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తుండగా అదే అంశాన్ని మరింత లోతుగా నేర్చుకునేందుకు పలువురు విద్యార్థులు కంప్యూటర్ శిక్షణ కేంద్రాల్లో చేరుతున్నారు. ఆయా కేంద్రం నిర్వాహకులు వేసవి సెలవుల్లో పూర్తయ్యేలా విద్యార్థులు ఎంచుకున్న అంశంపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి బోధన సాగిస్తున్నారు. శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రాలు ఇస్తుండటంతో వేసవిలో కంప్యూటర్ శిక్షణపై విద్యార్థులకు ఆసక్తి పెరుగుతోంది. మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు సైతం ఆటోలు, బస్సుల్లో నగరాల్లోని శిక్షణ కేంద్రాలకు వస్తున్నారు.

**భవిష్యత్తులో ఉపకరిస్తుంది**

అనారోగ్యంతో పాటు వివిధ కారణాలతో అర్ధాంతరంగా చదువు మానేసిన నేను దూరవిద్య ద్వారా పదో తరగతి పాసయ్యాను. ఇంటర్ వృత్తివిద్యా కోర్సు ఎం.ఎల్.టిలో ఉత్తీర్ణత సాధించా. ఇదే అర్హతతో ఆసుపత్రుల్లో పని చేయాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. అందుకే సెలవుల్లో కంప్యూటర్ కోర్సులో శిక్షణ పొందుతున్నా.

బి.ప్రణీత్, చైతన్యపురి కాలనీ

ఇంటర్‌లో చేరేలోగా..తాజాగా పదో తరగతి పాసయ్యా. ఇంటర్‌లో చేరేలోపు కంప్యూటర్‌పై పట్టు పెంచుకోవాలని నిర్ణయించుకున్నా. వేసవి సెలవుల్లో కోర్సులో చేరితే సమయం సద్వినియోగం అవుతుంది. దూరాభారమైనా రోజూ గోదావరిఖనికి వచ్చి శిక్షణ పొందుతున్నా.

కోమల్ కుమార్, వెంకటాపూర్

**ప్రత్యేక ఆసక్తి**

చిన్నప్పటి నుంచి కంప్యూటర్ కోర్సుపై ఆసక్తి ఉన్నా నేర్చుకోవడం వీలే కాలేదు. తాజాగా పదో తరగతి పూర్తయింది. ప్రస్తుతం సమయాన్ని వృథా చేయకుండా కంప్యూటర్ కోర్సులు చేరా. ప్రతి ఒక్కరు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ నచ్చిన అంశాల్లో శిక్షణ పొందడం ఉత్తమం.

మెహక్‌తస్వీర్, సంజయ్‌గాంధీనగర్

**డిగ్రీలో ఉపయోగపడుతుందని..**

ఇటీవల ఇంటర్ పూర్తిచేశా. ఉన్నత చదువుల్లో రాణించాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం ఈ రోజుల్లో తప్పనిసరి. భవిష్యత్తులో బ్యాంకింగ్ రంగంలో స్థిరపడాలన్నది నా లక్ష్యం. ప్రస్తుతం కంప్యూటర్ కోర్సులో చేరి ప్రాథమిక అంశాల్లో శిక్షణ పొందుతున్నా. దూరాభారమైనప్పటికీ క్రమం తప్పకుండా గోదావరిఖనికి వస్తూ శిక్షణ పొందుతున్నా.

బి.వర్షిత, సింగిరెడ్డిపల్లి

# బిల్లుల భారం.. విద్యుదుత్పత్తిపై దృష్టి

సిరిసిల్ల : రోజు రోజుకు విద్యుత్తు వినియోగం పెరుగుతుంది. దానికి తగ్గట్టుగా బిల్లుల భారమూ తప్పడం లేదు. దీనికి ప్రత్యామ్నాయం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంటు అథారిటీ (వీటీఏడీఏ) పశువుల పేడను ఇంధన వనరుగా మార్చేందుకు శ్రీకారం చుట్టింది. రాజన్న గోశాలలో ఆవులు, కోడెల పేడను వినియోగించనున్నారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్‌లో రూ. 31.60 లక్షలతో బయో ఎలక్ట్రిసిటీ ప్లాంటును నిర్మిస్తున్నారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న రెండు గోశాలల్లో 450కి పైగా ఆవులు, కోడెలు ఉన్నాయి. వీటిలో సగం తిప్పాపూర్‌లో ఉండగా మరికొన్ని కోడెలు రాజన్న ఆలయ సమీపంలోని చిన్న గోశాలలో ఉన్నాయి. వీటి నుంచి నిత్యం 2.5 టన్నుల విసర్జితాలు వస్తున్నాయి. దీనిని బయోగ్యాస్ ప్లాంటులోకి పంపడం ద్వారా 30 కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తికి అవకాశం ఉంది.

**ఎలా పని చేస్తుందంటే?**

గోశాలలోని ఆవులు, కోడెల పేడ, మూత్రాన్ని కాల్వల ద్వారా పల్పర్ ఛాంబర్‌లోకి పంపిస్తారు. అక్కడ నీటిని కలిపి స్లడ్జ్ సెపరేట్ ఛాంబర్‌లోకి పంపుతారు. ఇక్కడ గడ్డిని వేరు చేస్తారు. నీటితో కలిసిన వ్యర్థాలను నేరుగా బయోగ్యాస్ డైజెస్టర్ ఛాంబర్‌లోకి పంపుతారు. 29.58 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం ఉన్న డైజెస్టర్ ఛాంబర్‌లో రసాయన చర్యతో మీథేన్ గ్యాస్ వెలువడుతుంది. దీనిని నేరుగా జనరేటర్‌లోకి పంపడంతో విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. నిరంతరం జరిగే ఈ ప్రక్రియలో విద్యుత్తు ఉత్పత్తితో పాటు గ్యాస్‌ను ఫిల్లింగ్ చేసి వాడుకోవచ్చు. ప్రస్తుతానికి విద్యుత్తు వరకే ఈ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం గోశాల విసర్జితాలను ఏటా ఆన్‌లైన్ టెండర్ల ద్వారా రూ. 4 లక్షల మేరకు విక్రయిస్తున్నారు. దీని తర్వాత కూడా టెండర్ల ద్వారా విక్రయించే అవకాశం ఉంది.

**వినియోగానికి ప్రణాళికలు**

బయో ఎలక్ట్రిసిటీ ప్లాంటును తిప్పాపూర్‌లో ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్తు గానీ, గ్యాస్‌ను గానీ ఆలయం వరకు తీసుకెళ్లాలంటే ప్రత్యేకమైన విద్యుత్తు, గ్యాస్ పైపులైను ఏర్పాటు చేయాలి. దీనికి ప్రత్యేక ప్రణాళికతోపాటు అదనపు నిధులు అవసరం. గోశాల పక్కనే వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి,



పర్యాటకశాఖ హరిత హోటళ్లు ఉన్నాయి. ప్లాంటు ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును ఈ రెండింటికి ఉపయోగించి వీటికి చెల్లించే విద్యుత్తు బిల్లులను ఆలయానికి మళ్లించే విధంగా ప్రణాళికలు చేస్తున్నారు.

రాజన్న ఆలయం, వసతి గదులు, అన్నసత్రం, అనుబంధ ఆలయాలకు నిత్యం 150 కిలోవాట్లకు పైగా విద్యుత్తు వినియోగం ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉన్న నెలలో సగటున రూ. 14 లక్షలు, తక్కువగా ఉన్న నెలలో రూ. 9 లక్షల మేరకు బిల్లులను సహకార విద్యుత్తు సరఫరా సంఘం (సెస్)కు చెల్లిస్తున్నారు. అలాగే ప్రాంతీయ ఆసుపత్రికి ప్రతి నెలా గరిష్ఠంగా రూ. 1.40 లక్షల వరకు వస్తుంది. ప్లాంటులో ఉత్పత్తిని బట్టి వినియోగాన్ని నిర్ణయించనున్నారు.

**వచ్చే నెలలో వినియోగంలోకి..**

ఈ ఏడాది ఏప్రిల్ 20న టెండర్ ప్రక్రియ పూర్తయింది. చెన్నైకి చెందిన సంస్థ పనులు దక్కించుకుంది. ఒప్పందం జరిగిన 45 రోజుల్లో పనులు పూర్తి చేయాల్సి ఉంది. కలెక్టర్ ఆదేశాలతో జూన్ మొదటి వారంలో పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నాం. బయోగ్యాస్ డైజెస్టర్ పని పూర్తయితే మిగతావి త్వరగానే జరుగుతాయి. విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని బట్టి అవసరాల మేరకు వినియోగించే అవకాశం ఉంది. నర్మద, ఏఈ, వేములవాడ పురపాలక సంఘం

# నుడా.. ఎక్కడ నీ జాడ..!

నల్గొండ : నల్గొండ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) పేరు గొప్ప...ఊరు దిబ్బ మాదిరిగా ఉంది. ఆవిర్భవించి ఏడాదిన్నర కావొస్తున్న అభివృద్ధిలో అతీగతి లేకుండా మిగిలిపోయింది. పాలకవర్గం ఏర్పాటు, నిధుల మంజూరు వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదు. కొత్త పోస్టులు మంజూరు చేయకపోవడంతో నుడా మసకబారిపోతోంది.

**ఆరంభ శూరత్వమేనా..?**

నల్గొండ పురపాలికతో పాటు తిప్పర్తి, కనగల్, నల్గొండ గ్రామీణం, నార్కెట్‌పల్లి, కట్టంగూరు, నకిరేకల్ మండలాల పరిధిలోని 42 గ్రామాలను కలిపి గత ఏడాది జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం నుడాగా ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నుడా కార్యకలాపాలు నిర్వహణ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. ప్రత్యేకంగా పోస్టులు మంజూరు చేయడంతో పాటు అధికారులను, సిబ్బందిని నియమించకపోవడం ఓ కారణమైతే..గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోవడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా మారింది నుడా దుస్థితి.

**పాలకవర్గం ఏదీ..!**

నుడా ఏర్పాటు చేసి 16 నెలలు పూర్తయింది. అయినా ఇప్పటి వరకు పాలకవర్గం కొలువు దీరలేదు. ప్రభుత్వం అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. జిల్లా పరిపాలన అధికారిని ఛైర్మన్‌గా, పుర కమిషనర్‌ను వైస్‌ఛైర్మన్‌గా, నుడా పరిధిలోని ఎమ్మెల్యేలు, పుర సంచాలకులను సభ్యులుగా నియమించిన విషయం తెలిసిందే. అయినా ఇప్పటి వరకు కమిటీ సమీక్షలు, సమావేశాలు నిర్వహించలేదు. నల్గొండ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పడిన నెల రోజుల తర్వాత మహబూబ్‌నగర్‌తోపాటు చుట్టూ ఉన్న 12 మండలాల్లోని 143 గ్రామాలని కలిపి అర్బన్ డెవలప్‌మెంట్(ముడా) హోదా కల్పించి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం కొద్ది రోజులకే అక్కడా పాలకవర్గం ఏర్పాటు చేసింది. కానీ.. నుడా విషయంలో ఇప్పటి వరకు అటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. నుడా ఛైర్మన్ పదవిపై పదుల సంఖ్యలో నేతలు ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తున్నారు.

**స్థిరాస్తి వ్యాపారం ఎక్కడా..!**

ఆరంభంలో స్థిరాస్తి వ్యాపారంపై హడావుడి చేసిన నుడా యంత్రాంగం ఆ తర్వాత నెమ్మదించింది. ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రైతుల నుంచి భూములను సేకరించి స్థిరాస్తి వ్యాపారం చేయాలని నిర్ణయించింది. అందుకు జిల్లా యంత్రాంగం నల్గొండ నుంచి నాగార్జునసాగర్ వెళ్లే జాతీయరహదారి సమీపంలోని కొత్తపల్లి పరిధిలోని భూములు, అదే విధంగా కట్టంగూరు మండల కేంద్రానికి సమీపంలోని దండెంపల్లి వద్ద భూములు సేకరించి వెంచర్లు వేసేందుకు నిర్ణయించారు. రెండు మూడు పర్యాయాలు రైతులకు అవగాహన కల్పించారు. అప్పటి కలెక్టర్ బదిలీ కావడంతో మళ్లీ మొదటికి వచ్చింది. ఇప్పటి వరకు ల్యాండ్ పూలింగ్ అంశం తెరమరుగు అయింది. ఇటీవలనే స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పట్టణ సమీపంలోని హౌసింగ్‌బోర్డు భూములను నుడాకు బదిలీ చేయాలనే అంశం తెరమీదకు తీసుకొచ్చినట్లు అందుకు సంబంధిత అధికారులు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

# వచ్చేది భగీరథ నీరేనా?

నల్గొండ : మేళ్లచెరువు చెక్‌పోస్టు ప్రాంతంలో ఓ ఇంటికిచ్చిన మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఇది. ఏడాది దాటినా ఇంతవరకు చుక్కనీరు రావడంలేదు. ఇక్కడ ఇళ్లకు భగీరథే కాదు బోరు నీరూ రావడం లేదు. గ్రిడ్, ఇంట్రా అధికారులు, స్థానిక పాలకుల మధ్య సమన్వయలోపమే దీనికి ప్రధాన కారణం. ఈ మండలంలోని సగం గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. హుజూర్‌నగర్‌తో సహా ఉమ్మడి జిల్లాలోని మరికొన్ని పురపాలికలు, పలు మండలాల్లో నీరివ్వని నల్లాలు వేలల్లోనే ఉన్నట్టు తెలుస్తోంది. మిషన్ భగీరథ పైపుల కోసం వీధుల్లో సిమెంటు రోడ్లను తవ్వారు. పైపులు వేసి రాళ్లు, మట్టితో నామమాత్రం గా పూడ్చారు. ఈ ప్రభావంతో పలుచోట్ల లీకవుతున్నాయి. ఆ లీకుల్లేకుండా చేయాలని జిల్లా కలెక్టరు హెచ్చరించినా గుత్తేదారుల స్పందన శూన్యం. చేసిన పనులకే బిల్లులు రావడం లేదని వారి ఆందోళన. మేళ్లచెరువు, చింతలపాలెంలలో ట్యాంకులు నిర్మించి, పైపులు వేసిన ఓ గుత్తేదారుకు సుమారు రూ. 90 లక్షలు బిల్లులు రాకపోవడంతో ఏ చిన్న పనినీ చేసేందుకు ముందుకు రావడం లేదు.

**నిజాల్ని దాచే సరికి..**

మిషన్ భగీరథ పథకం ప్రారంభమై రెండేళ్లవుతోంది. ఆ పనుల లోపాలపై ఆ మధ్య ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి అధికారులను నివేదిక కోరారు. వెంటనే సమస్య తొలగిపోతుందని వారూ ప్రతిపాదనలిచ్చారు. ఈ క్రమంలో పనులు చేయని వారిపై కేసులు పెట్టాలని వారినే ఆదేశించడంతో కంగుతిన్నారు. వేతనాలతో పనులు చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో చాలామంది నిజాల్ని దాచేశారు. తాగునీటి ఉపరితల ట్యాంకుల పర్యవేక్షణ మరిచారు. కొన్ని నల్లాల్లో మురుగునీరు వస్తోంది. అయినా సమస్యలను చెప్పడం మానేశారు. దీంతో గ్రామాల్లో వాస్తవ పరిస్థితులు ఉన్నతాధికారుల వరకు వెళ్లడం లేదు.

వంద లీటర్లు ఇవేనా..?కుటుంబంలో ప్రతి వ్యక్తికీ రోజుకు వంద లీటర్లు నీరివ్వడం మిషన్ భగీరథ లక్ష్యం. నల్లాల ద్వారా వచ్చే ఈ నీరు నిమిషానికి ఐదు లీటర్లు మాత్రమే. ఈ లెక్కన వస్తున్న నీటిని జనం పట్టుకునేందుకు గ్రిడ్ వారు ఎంత సమయం మోటార్లను నడిపిస్తున్నారో తెలియదు. గ్రామంలో తాగునీటి పైపులు, నీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత గల తమకు గ్రిడ్ అధికారులు ఏ విషయమూ చెప్పడం లేదని ఇంట్రా అధికారులు పేర్కొంటున్నారు. తాము నీరిచ్చిన వారం తర్వాతే గ్రామ పంచాయతీ వారితో సంతకాలు చేయించుకుంటామని పేర్కొన్నారు. గ్రిడ్ అధికారులు అసలు మంచినీటి ట్యాంకులు, నల్లాల వద్దకు వెళ్లి పరీక్షించడం లేదని గ్రామ పంచాయతీ అధికారులు, పాలకవర్గాలు అంటున్నాయి. నది వద్ద మిషన్ భగీరథ తాగు నీటి పథకం నుంచి ఏయే గ్రామాల్లో ఎక్కడి వరకు వెళ్తుందో ఎవరికీ తెలియడం లేదు.

తగ్గని విద్యుత్ బిల్లులుమేళ్లచెరువు గ్రామ పంచాయతీకి ప్రతి నెలా రూ. 3.50 లక్షల విద్యుత్ బిల్లు వస్తోంది. మిషన్ భగీరథ నీరు రానప్పుడు ఇదే బిల్లు వచ్చేది. ఇప్పుడూ ఇదే బిల్లు వస్తోంది. రెండేళ్లలో విద్యుత్ బిల్లులే దాదాపు రూ.కోటి చెల్లించాల్సి వచ్చింది. నిజంగా భగీరథ నీరు వస్తే ట్యాంకుల వద్ద నీళ్ల మోటార్లు వేయాల్సిన అవసరం లేదు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. గ్రిడ్ అధికారులు చెబుతున్న దానికి వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయంటున్నారు. చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. సూర్యాపేట జిల్లాలోని కొన్ని మేజరు గ్రామ పంచాయతీల్లో రెండేళ్ల నుంచి ఇంకా ప్రతి నెలా రూ.లక్షల్లో విద్యుత్ బిల్లులు వస్తుండటం గమనార్హం.నిత్యం సరఫరా చేస్తున్నాం- అభినవ్, మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ, హుజూర్‌నగర్మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛ జలాలను అన్ని గ్రామాలకూ పంపిస్తున్నాం.



## జమిలితో అందరికీ ప్రయోజనమే..

రాయ్‌బరేలీ: జమిలి ఎన్నికలు దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దేశానికి మేలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే దేశం-ఒకే ఎన్నికకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒకే దేశం-ఒకే ఎన్నికకు ఆయన మద్దతు తెలిపారు. ఏ పార్టీకైనా వీటితో ప్రయోజనమేనని అన్నారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి రామ్‌నాథ్ కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. "ఒకే దేశం-ఒకే ఎన్నికపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి, దానికి నన్ను ఛైర్మన్‌గా నియమించింది. ఈ కమిటీ జమిలి ఎన్నికలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలు చేస్తుంది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నాం. ఏదో ఒక సమయంలో అన్ని పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపాయి. ఇది దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశం. దేశ ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు ఒకే దేశం-ఒకే ఎన్నికకు మద్దతు తెలపాలని కోరుతున్నా. జమిలి ఎన్నికల వల్ల ఆదా అయ్యే డబ్బును అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయొచ్చు. దానివల్ల అంతిమంగా ప్రజలకే మేలు జరుగుతుంది" అని రామ్‌నాథ్ కోవింద్ తెలిపారు. ఒకే దేశం-ఒకే ఎన్నికపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరులో కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తుండగా.. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ సభ్యులుగా ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఎదురయ్యే సవాళ్లు, ఈ ఎన్నికల వల్ల ప్రయోజనాలను, ఇతర సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలించి నివేదిక ఇవ్వనుంది.



## రాజస్థాన్‌లో పక్కాగా కులగణన

జైపుర్: మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాజస్థాన్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మంగళవారం మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఓటర్లను ఆకర్షించేందుకు హస్తం పార్టీ కీలక హామీలు కురిపించింది. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కుల గణన చేపడతామని హామీ ఇచ్చింది. పంచాయతీ స్థాయిలో నియామకాల కోసం కొత్త వ్యవస్థను తీసుకొస్తామని తెలిపింది. ఇక, రైతులకు రూ.2లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, స్వామినాథన్ కమిషన్ ప్రకారం కనీస మద్దతు ధర ఇస్తామని ప్రకటించింది. జైపుర్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్, సీనియర్ నేత సచిన్ పైలట్ తదితరులు ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ ఎన్నికల కోసం కాంగ్రెస్ ఇప్పటికే పలు గ్యారంటీలను ప్రకటించింది.. తాజాగా 'కులగణన'ను ఇందులో చేర్చడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలుమార్లు 'కులగణన' ప్రస్తావన తీసుకొచ్చారు. అధికారంలోకి వస్తే తాము దేశవ్యాప్తంగా కచ్చితంగా కులాల వారీగా గణన చేపడుతామని తెలిపారు. తాజాగా అదే అంశాన్ని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చింది.

**మేనిఫెస్టోలోని ఇతర ముఖ్య అంశాలివే..** ఉజ్వల లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఏడాదికి రూ.10వేల నగదు, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛను విధానంపై చట్టం, రైతులకు రూ.2లక్షల వరకు వడ్డీలేని రుణాలు, పంటలకు కనీస మద్దతు ధర, ప్రభుత్వ కాలేజీలో చేరే విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, 'చిరంజీవి' మెడికల్ ఇన్సూరెన్స్ పథకం రూ.25లక్షల నుంచి రూ.50లక్షలకు పెంపు, ప్రకృతి విపత్తుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు రూ.15లక్షల వరకు బీమా పథకం, 200 నియోజకవర్గాలున్న రాజస్థాన్‌లో నవంబరు 25న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 23 వరకు ప్రచారానికి గడువు ఉంది. ఈ ఎన్నికల్లో విజయం కోసం కాంగ్రెస్, భాజపా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే భాజపా తమ మేనిఫెస్టోను ప్రకటించింది.

## మత్స్యకారుల సంక్షేమం, ఉపాధి కల్పనపై వైసీపీ సర్కార్‌కు చిత్తశుద్ధి ఏది?

అమరావతి: మత్స్యకారుల సంక్షేమం... ఉపాధి కల్పనపై వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏది అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కడలిని, కాయా కష్టాన్ని నమ్ముకొని ఆటుపోట్లతో జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు ప్రపంచమత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి జీవన ప్రమాణాలు మెరుగుపడి సంపూర్ణ ఆనందంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆ దిశగా అడుగులు వేస్తామన్నారు. రాష్ట్రంలో ఇన్‌ల్యాండ్ ఫిషింగ్‌కు అనువుగా ఎన్నో జలవనరులు ఉన్నాయని.. కానీ మన మత్స్యకారులకు తగిన జీవనోపాధి లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారని అన్నారు. మత్స్యకారుల సంక్షేమం, ఉపాధి కల్పనపై రాష్ట్ర పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. గుజరాత్, కేరళ తీరాల్లో ప్రతి 30 కిలోమీటర్లకు ఒక జెట్టీ ఉండటంతో మత్స్యకారుల ఉపాధికి, వేటకి సౌలభ్యం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో మాత్రం జెట్టీలు నిర్మిస్తామని... హార్బర్లు కట్టేస్తామని మాటలు మాత్రమే ఈ ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి అధికార నివాసానికి రూ.451 కోట్లు వెచ్చించేందుకు నిధులు విడుదల చేసే ప్రభుత్వం.. మత్స్యకారులకు



జెట్టీలు, హార్బర్లు నిర్మాణానికి మాత్రం ఆసక్తి చూపటం లేదన్నారు. రుషికొండపై నిర్మితమవుతున్న రాజమహల్ కోసం చేస్తున్న ఖర్చుతో ఒక హార్బర్ నిర్మించవచ్చన్నారు. ఏడు జెట్టీలు నిర్మాణం చేయవచ్చన్నారు. ఈ ప్రభుత్వానికి మత్స్యకారుల ఉపాధి, సంక్షేమం అనేవి ప్రాధాన్యం కాదన్నారు. రుషికొండ కొట్టేసి మహల్ నిర్మించుకోవడమే ముఖ్యం అని తేటతెల్లమవుతోందన్నారు. మత్స్యకారులకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలులో కూడా నిబంధనల పేరుతో కోతలు వేస్తున్నారని మండిపడ్డారు. వలలు, డీజిల్ రాయితీలపైనా శ్రద్ధ లేదన్నారు. ఉమ్మడి ప్రభుత్వంలో మత్స్యకారులకు ఉపాధి కల్పనపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.



## రన్‌వేపై అదుపు తప్పి సముద్రంలో పడి..!

అమెరికా నౌకాదళానికి చెందిన ఓ భారీ నిఘా విమానం రన్‌వేపై అదుపు తప్పి ఏకంగా సముద్రంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటన మధ్యాహ్నం 2 గంటల సమయంలో హవాయిలోని మెరైన్ కోర్ బేస్‌లో చోటు చేసుకుంది. ఈ విషయాన్ని ఆ కోర్ ప్రతినిధి ఓర్లాండో ప్రైజ్ ప్రకటించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే కోస్టు గార్డు సిబ్బంది స్పందించడంతో.. ఆ విమానంలోని సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. అక్కడే సముద్రంలో బోటింగ్ చేస్తున్నవారు ఈ విమానం నీటిపై తేలడం చూసి ఒక్కసారిగా అవాక్కయ్యారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ విజిబిలిటీ తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా నౌకాదళంలో పీ-8ఏ పొసెడాన్ విమానం అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. ఇది సబ్‌మెరైన్లను గాలించి వాటిపై దాడి చేయగలదు. అంతేకాదు.. భారీగా ఇంటెలిజెన్స్‌ను కూడా ఈ విమానం సేకరించగలదు. టోర్పెడోలు, క్రూజ్ క్షిపణులను కూడా ఇది తీసుకెళ్లగలదు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో ఎలాంటి ఆయుధాలు ఉన్నాయో వెల్లడించలేదు. ఈ విమానాన్ని నిర్వహించే పెట్రోల్ స్క్వాడ్రన్ కనోహె బే కేంద్రంగా పనిచేస్తుంది. మెరైన్ కోర్ ప్రధాన స్థావరం కూడా హవాయిలోనే ఉంది. ఇక ప్రపంచంలో పీ8 విమానాలను ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్, నార్వే, భారత్ సైన్యాలు కూడా వాడుతున్నాయి. 2009లో అమెరికాలో ఓ భారీ విమానం హడ్సన్ నది మధ్యలో నీటిపై దిగింది. కానీ, పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో అప్పట్లో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.



## మళ్లీ వస్తా.. ఆ ఇద్దరి సంగతీ తేలుస్తా!

ఒంగోలు : 'సాధారణంగా నేను ఎవరి జోలికీ వెళ్లను. కక్షసాధింపులకు దూరంగా ఉంటాను. కానీ ఈసారి ఎన్నికల్లో గెలిచాక ఇద్దరిని మాత్రం వదిలిపెట్టను. వారి సంగతి తేలుస్తా'నని హెచ్చరించారు... మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి. ఆ ఇద్దరూ ఎవరన్న ప్రశ్నకు మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఒంగోలులోని నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్రికల్లో తనపై అసత్య కథనాలు ప్రచురిస్తున్నారని మండిపడ్డారు. మండువవారిపాలెం భూముల విషయంలో తాను మేయర్‌ను తిట్టాననడం అవాస్తవమన్నారు. ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఏసీఏ వారు తెర ఏర్పాటు చేసినా... అభిమానుల కోసం కుర్చీలు, స్నాక్స్ వంటివి సొంత ఖర్చుతో ఏర్పాటు చేశానన్నారు. అలాంటప్పుడు తన ఫొటోలతో ఫ్లెక్సీలు వేయించుకుంటే తప్పెలా అవుతుందని వ్యాఖ్యానించారు. ఒంగోలు భూ కుంభకోణం కేసుల్లో పోలీసు దర్యాప్తు సమగ్రంగా సాగుతోందన్నారు. తానేం చేసినా ఉక్రోషం పట్టలేక మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అనవసర విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ నెల 22న ఒంగోలులో సామాజిక సాధికార బస్సు యాత్ర జరుగుతుందని... రాష్ట్ర మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్, విడదల రజనితో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ, అద్దంకి బస్టాండ్ కూడలిలో సభ నిర్వహిస్తామని చెప్పారు.

## ఫిషింగ్ హార్బర్ ప్రమాదం.. బాధితులను ఆదుకుంటాం: వైవీ సుబ్బారెడ్డి

విశాఖపట్నం: విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర సమన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. బాధితులు వేటకు వెళ్లేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని సీఎం జగన్ ఆదేశించారని పేర్కొన్నారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఘటనలో కుట్రకోణం ఉంటే తప్పకుండా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం సకాలంలో స్పందించడంతో హార్బర్‌లో ప్రమాద తీవ్రత తగ్గిందన్నారు వైవీ సుబ్బారెడ్డి. పోర్టు, స్టీల్ ప్లాంట్ పోలీసులు వేగంగా స్పందిచారని, లేదంటే ఆయిల్ ట్యాంకర్‌ల నుంచి ముప్పు ఉండేదని తెలిపారు. సీఎం జగన్ మానవతా దృక్పథంతో స్పందించారని చెప్పారు. బోటు ఖరీదు 30 నుంచి 50 లక్షల వరకు ఉన్నప్పటికీ అందులో 80 శాతం ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. పరిహారం గతం మాదిరిగా ఆలస్యం కాకుండా త్వరలోనే అందిస్తామని చెప్పారు. 'మునిగిపోయిన బోట్లను తొలగించాలని పోర్టు అధికారులను కోరాం. ఇతర బోట్లకు అడ్డం లేకుండా మునిగిన బోట్లను త్వరలో బయటకు తీస్తాం. మత్స్యకారుల కష్టాలను తెలుసుకోవాలని సీఎం పంపించారు. అందుకే వచ్చాను. కేవలం పరిహారం మాత్రమే కాదు, ఇతర సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తాం. ప్రమాద కారకులపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఏడుగురు అనుమానితుల్ని అదుపులోకి తీసుకున్నారు. విచారణ జరుగుతోంది. సీసీ కెమెరాలు ఎందుకు పని



చేయలేదన్న విషయంపై విచారణ చేపట్టాలని సీపీకి కోరాం' అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మరోవైపు ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు దగ్ధం కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ప్రధాన అనుమానితుడిగా ఉన్న యుట్యూబర్ ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే 10 మంది అనుమానితులని అదుపులోకి తీసుకోగా.. వారిని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ ఆనంద్ రెడ్డి విచారిస్తున్నారు. యుట్యూబర్ సెల్‌ఫోన్ డేటా, హార్బర్‌లో అతని కదలికలపై విచారణ కొనసాగుతోంది. కాగా వారం రోజులగా హార్బర్‌లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని పోలీసులు గుర్తించారు.

## జైలుకు వెళ్లకుండా ఉండేందుకే కేంద్రానికి జగన్ మద్దతు: సీపీఐ నేత నారాయణ

విజయవాడ: రాష్ట్రంలో 440కి పైగా మండలాల్లో కరవు ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్న కృష్ణా జలాల పునఃపంపిణీ గెజిట్ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విజయవాడలో 30గంటల నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దీక్షకు నారాయణతో పాటు మాజీ మంత్రులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, దేవినేని ఉమా మహేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు కరవుతో అల్లాడిపోతున్నారని విమర్శించారు. అయితే కరవు తీవ్రతను తక్కువగా ఉందనేలా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. నీటి కొరతతో ప్రాజెక్టులు ఎండిపోయాయన్నారు. కేంద్రాన్ని ప్రశ్నించడంలో సీఎం విఫలమయ్యారని విమర్శించారు. కేసుల భయంతో ఆయన ప్రశ్నించడం లేదన్నారు.

ప్రజలు భారీ మెజారిటీతో వైకాపాను గెలిపిస్తే ప్రజా సమస్యలు పార్లమెంటులో లేవనెత్తడంలో ఆ పార్టీ విఫలమైందని ఆరోపించారు. జైలుకు వెళ్లకుండా ఉండేందుకే కేంద్రానికి జగన్ మద్దతు పలుకుతున్నారన్నారు. జగన్ దిల్లీకి వెళ్లేది రాష్ట్ర సమస్యలు పరిష్కారం కోసం కాదని.. కేసులు మాఫీకే కేంద్రం చుట్టూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని నారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

**జగన్‌ది తుగ్లక్ పాలన: వడ్డే శోభనాద్రీశ్వరరావు** – కృష్ణాజలాల పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తీరని అన్యాయం చేసిందని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ధ్వజమెత్తారు. మిగులు జలాల్లో ఒక్క టీఎంసీ నీరు కూడా మనకు కేటాయించక పోవడం వల్ల రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. ఏపీకి ఇంత అన్యాయం



జరుగుతున్నా సీఎం జగన్ కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సాగునీటి కొరత తీవ్రంగా ఉందని.. పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో తెలియదన్నారు.

మిగతా ప్రాజెక్టుల పరిస్థితి అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలన తుగ్లక్ పాలనను తలపిస్తోందన్నారు.

**444 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలి: దేవినేని ఉమ** – ముఖ్యమంత్రి జగన్ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో కరవు పరిస్థితులు దాపురించాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. సీఎం జగన్‌కు వ్యవసాయం పట్ల అవగాహన లేదని విమర్శించారు. తక్షణమే 444 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంలో వైకాపా విఫలమైందన్నారు. భవిష్యత్తులో కరవు పరిస్థితిపై అన్ని పార్టీలతో కలిసి పోరాడతామని చెప్పారు.

## ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు.. చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ వాయిదా

అమరావతి: రాజధాని ఇన్నర్ రింగ్‌రోడ్డు (ఐఆర్‌ఆర్) కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఐఆర్‌ఆర్ అలైన్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. అయితే సీఐడీ సమయం కోరడంతో విచారణను ఈనెల 23కి హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ తర్వాత జడ్జిలను దూషించారంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఉ



న్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## సజ్జల మాటల కంటే.. సాక్షిలో రాతలు రోతగా ఉన్నాయి..




న్యూఢిల్లీ: టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్ రావడంతో వైసీపీ అగ్రనేతలు తట్టుకోలేకపోతున్నారు.. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాటల కంటే సాక్షిలో ఈరోజు రాసిన రాతలు రోతగా ఉన్నాయని వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల వ్యాఖ్యలను కోర్టు సుమోటోగా తీసుకొని కేసు ఫైల్ చేయాలన్నారు. న్యాయ వర్గాల్లో విస్మయం అని రాశారని, సాక్షి ఇష్టానుసారంగా రాయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి అనుకూలంగా కేసు వస్తే ఒక రకంగా.. లేదంటే మరో రకంగా మాట్లాడుతారని విమర్శించారు. లక్ష్మీపార్వతి ఇప్పుడు ఆమె లేఖలో జగన్‌పై కోర్టుకు వెళ్తే ఎంత ఖర్చు అవుతుందో రాస్తారా? అని రాఘురామ ప్రశ్నించారు. చంద్రబాబుకు గతంలో ఏసీబీ కోర్టు రిమాండ్ ఇచ్చిందని.. అప్పుడు వైసీపీ నేతలు స్వాగతించారని.. ఇప్పుడు హైకోర్టు బెయిల్ ఇస్తే ఏడుస్తున్నారని.. ఇక నుంచి వైసీపీకి అన్ని ఏడుపులు ఉంటాయని రఘురామ అన్నారు. ఏపీలో దొంగఓట్ల లొల్లి ఢిల్లీకి చేరిందని, అనంతపురంలో ఒక టీడీపీ నేత ఓటు తీసేశారని, రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది ఓట్లు తీసేస్తున్నారని రఘురామ ఆరోపించారు. వాలంటిరీ వ్యవస్థ ద్వారా ఎవరు వైసీపీకి ఓటు వేయరో తెలుసుకుని వారి ఓట్లు తొలగిస్తున్నారన్నారు.

రాష్ట్ర ఎన్నికల అధికారిని సహితం వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని, సీఎం జగన్ రాజకీయ విధ్వంసంకు పాల్పడుతున్నారని, కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని కోరారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రఘురామ

# స్టైలిష్ డిజైన్ లో సాగరకన్యలా!

మహేష్ మంజ్రేకర్ వారసురాలిగా బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన సాయి మంజ్రేకర్ జర్నీ గురించి తెలిసిందే. తొలుత అమ్మడు మరాఠీ చిత్రంతో లాంచ్ అయింది. అటుపై 'దబాంగ్ -3' తో బాలీవుడ్ లో ప్రవేశించింది. కానీ రెండు సినిమాలు తీవ్ర నిరుత్సాన్నే మిగిల్చాయి. సరిగ్గా ఇదే సమయంలో టాలీవుడ్ లో 'గని' లో నటించే ఛాన్స్ అందుకుంది. ఈ హిట్ తోనైనా టాలీవుడ్ లో నిలదొక్కుకుందా మనుకుంటే వైఫల్యం మరోసారి నిరుత్సాహాన్నే మిగిల్చింది. కానీ టాలీవుడ్ మేజర్ రూపంలో మరో ఛాన్స్ మాత్రం మంచి గుర్తింపునే తీసుకొచ్చింది. అదే ఐడెంటిటీ సహా అందం..అభినయం బోయపాటి 'స్కంద'లోనూ అవకాశం కల్పించింది. కానీ 'స్కంద' ఫలితం మళ్లీ అమ్మడిని వెనక్కి లాగి పెట్టింది. ప్రస్తుతానికి తెలుగులో ఛాన్సులైతే



లేవుగానీ..హిందీలో మాత్రం ఓ రెండు సినిమాలు చేస్తుంది. ప్రస్తుతానికి ఆశలన్నీ ఆ ప్రాజెక్ట్ లపైనే పెట్టుకుంది. బ్యాకెండ్ డాడ్ సహకారం కూడా ఉండటంతో బాలీవుడ్ కెరీర్ పైనే ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. మరి అక్కడ జర్నీ ఎలా సాగుతుందన్నది చూడాలి. ఇక సోషల్ మీడియాలోనూ సాయి మంజ్రేకర్ యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలు పోస్ట్ చేసి యువతని ఆకర్షిస్తుంది. ఫిట్ నెస్ ఫ్రీక్ అని ఇప్పటికే చాలా వీడియోలతో ప్రూవ్ చేసింది. కుర్రాళ్ల అటెన్షన్ ఎలా డ్రా చేయాలో పక్కాగా తెలిసిన బ్యూటీ. అయితే డిజైనర్ దుస్తుల్లో మాత్రం తనలో బోల్డ్ యాంగిల్ ని హైలైట్ చేయదు. అందాల ప్రదర్శనకు తాను దూరం అంటూనే హృదయాల్ని ఛిద్రం చేయడం అన్నది అమ్మడికి మాత్రమే తెలిసిన టెక్నిక్ . తాజాగా బ్లాడ్ డిజైన్ ఔట్ ఫిట్ లో తళకులీనింది. ఇదిగో ఇక్కడిలా సాగరన కన్యని పోలిన డిజైన్ లో కెమారాకి ఫోజులిచ్చింది. నెక్ నుంచి కాలి పదం వరకూ డిజైన్ శరీరాన్ని పూర్తిగా కవర్ చేసింది. కేవలం డ్రెస్ డిజైన్ నిహైలైట్ చేయడం కోసం చేసిన షూట్ ఇది.

# అందంతో టెంపరేచర్ పెంచేస్తోన్న గాయత్రి

నార్త్ ఇండియా నుంచి చాలా మంది ముద్దుగుమ్మ హీరోయిన్స్ గా అడుగుపెడుతూ ఉంటారు. వీరిలో సక్సెస్ అందుకునేది కొంతమందే. మోడలింగ్ తో కెరియర్ స్టార్ట్ చేసి తరువాత హీరోయిన్స్ గా సిల్వర్ స్క్రీన్ పై తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటారు. ఇప్పుడు మాస్ మహారాజ్ రవితేజ టైగర్ నాగేశ్వరరావు చిత్రంతో ఇద్దరు బాలీవుడ్ ముద్దుగుమ్మలో తెలుగులోకి అడుగుపెడుతున్నారు. అందులో ఒకరు కృతి సనన్ చెల్లెలు నుపూర్ సనన్ ఒకరు. ఇప్పటికే ఈ బ్యూటీ సింగర్ గా, యాక్టర్ గా బాలీవుడ్ లో సక్సెస్ అయ్యే ప్రయత్నం చేస్తోంది. టైగర్ నాగేశ్వరరావుతో తెలుగులోకి ఎంట్రీ ఇస్తోంది. మరో హాట్ బ్యూటీ గాయత్రి భరద్వాజ్ ఈ చిత్రంలో సెకండ్ లీడ్ హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తోంది. హిందీలో ఇట్టు సై బాత్ సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. మూడు వెబ్ సిరీస్ లలో కూడా ఈ బ్యూటీ నటించింది. దాంతో పాటు మ్యూజిక్ వీడియోలలో కూడా కనిపించింది. ఇప్పుడు టైగర్ నాగేశ్వరరావుతో తెలుగులోకి డెబ్యూ చేస్తోంది. నిజానికి పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరి హీరోగా తెరకెక్కిన రొమాంటిక్ మూవీతోనే ఈమె హీరోయిన్ గా ఇంటరి



ఇవ్వాల్సి ఉంది. అయితే ఎందుకనో కొంత షూట్ చేసిన తర్వాత గాయత్రి స్థానంలో కేతిక శర్మ వచ్చి చేరింది. అయితే టైగర్ నాగేశ్వరరావుతో సినిమాపై ఈ అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. సినిమాలతో పెద్దగా పాపులారిటీ రాకున్న సోషల్ మీడియాలో గ్లామర్ షోతో గాయత్రి భరద్వాజ్ మంచి ఇమేజ్ సొంతం చేసుకుంది. హాట్ హాట్ అందాలతో ఏ మాత్రం తగ్గకుండా ఫోటోషూట్ లతో సందడి చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతాయి. తాజాగా టైగర్ నాగేశ్వరరావు ప్రమోషన్స్ లో కూడా ఫుల్ హాట్ షోతో గాయత్రి గ్లామర్ గా కనిపించింది. ఎద అందాలతో ఈ అమ్మడు కుర్రాళ్ళకి హీట్ పెంచేస్తోంది. సుతిమెత్తని నవ్వుతో అబ్బాయిలని యిట్టె ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు మూవీ సక్సెస్ అయితే గాయత్రి రూపంలో మరో హాట్ హీరోయిన్ టాలీవుడ్ కి దొరికినట్లే.




# చీరందంలో సొగసు చూడతరమా!



జైపూర్ బ్యూటీ ఆకాంక్ష సింగ్ సుపరిచితమే. 'మళ్లీరావే' సినిమాతో పరిచయమైన అమ్మడు తొలి సినిమాతోనే మెప్పించింది. నేచురల్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఆకాంక్ష సినిమాకి అదనపు అస్సెట్ గా నిలిచింది. ఆ ప్రతిభతోనే కింగ్ నాగార్జున తో 'దేవదాస్' లోనూ తెరను పంచుకుంది. కానీ టాలీవుడ్ సొగసరి కెరీర్ మాత్రం ఆశించిన విధంగా సాగలేదు. హీరోయిన్ గా రాణిస్తుంది అన్న అంచనాలు తప్పాయి. దీంతో బాలీవుడ్ సినిమాలపై ఫోకస్ పెట్టింది. అక్కడా నాలుగైదు సినిమాలు చేసింది. చివరిగా 'రన్ వే 34' లో నటించింది. కానీ ఆ సినిమా ఫలితంలో మరో అవకాశానికి ఛాన్స్ ఇవ్వలేదు. గతేడాది నుంచి బ్యూటీ ఖాళీగానే ఉంటుంది. అవకాశాల కోసం సీరియస్ ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. కోలీవుడ్ లో నూ మెరిసింది. అక్కడా అదే పరిస్థితి. నవతరం నాయికల పోటీని తట్టుకుని ఆకాంక్ష మార్కెట్ లో నిలబడ లేకపోతుంది. ఆకాంక్ష సోషల్ మీడియాలో మరీ అంత యాక్టివ్ కాదు. కానీ నెట్టింటకి ఎక్కిందంటే అందాల దాడి మాత్రం తప్పదు. అందం..చందాలతో యువతని కవ్వించడంలో మందుంటుంది. డిజైనర్ దుస్తుల్లో ..చిట్టి పొట్టి నిక్కర్లలో ఆకర్షిస్తుంది. అల్ట్రామోడ్రన్ బ్యూటీగా ఫోకస్ అవుతుంది. తాజాగా అమ్మడు ట్రెడీషనల్ గాళ్ల్ గా మారిపోయింది. చీరందంతో సయ్యాటకు తెర తీసింది. ఇదిగో ఇక్కడిలా సొగసైన చీరందంలో కుర్రాళ్లకు కవ్వించేస్తుంది. మ్యాచింగ్ షోల్డర్ లెస్ రవిక ధరించి సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. అమ్మడి అలంకరణ చూపరులను ఆకట్టుకుంటుంది. సారీపై ఎంపిక చేసుకున్న యాక్సరీస్ బ్యూటీని మరింత అందంగా మలిచాయి.

వివిధ భంగిమల్లో ఆకాంక్ష భంగిమలు యువతలో హాట్ టాపిక్ గా మారాయి. స్టెప్స్ పై వయ్యారంగా కూర్చుని...ధారళంగా నడుం అందాల్ని ఆరబోసిన వైనం ఆకాంక్షలో సంథింగ్ ని పరిచయం చేస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతుంది. అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు.

# భైరవకోన బయటపడుతుందా?




సందీప్ కిషన్ హీరోగా విఐ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కి రిలీజ్ కి సిద్ధం అవుతోన్న మూవీ ఊరు పేరు భైరవకోన. కంప్లీట్ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో ఈ సినిమాని దర్శకుడు ఆనంద్ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించారు. విఐ ఆనంద్ సినిమాలు అంటే ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందనే టాక్ ఇండస్ట్రీలో ఉంది.భైరవకొన టైటిల్ తోనే క్యూరియాసిటీ క్రియేట్ చేశారు. అయితే ఈ సినిమా ఇప్పుడు రిలీజ్ కష్టాలు ఎదుర్కొంటోంది. ఏకే ఎంటర్టైన్మెంట్స్ అనిల్ సుంకర, రాజేష్ దండ ఈ సినిమాని నిర్మించారు. అయితే అతని నుంచి వరుసగా వచ్చిన ఏజెంట్, భోళా శంకర్ సినిమాలు డిజాస్టర్ గా మారాయి. ఈ రెండు సినిమాలతో భారీగా నష్టపోయారు. అలాగే ఈ సినిమాల కారణంగా బయ్యర్లతో కూడా గొడవలు అయ్యాయి. చాలా మంది డిస్ట్రిబ్యూటర్స్ సినిమాకి వచ్చిన నష్టాల నుంచి తమని కాపాడాలంటూ నిర్మాతని డిమాండ్ చేశారు. ఈ పంచాయితీ ప్రొడ్యూసర్ కౌన్సిల్ లో నడుస్తోంది. ఇలాంటి సమయంలో భైరవకోన సినిమా రిలీజ్ కి రెడీ అవుతోంది. కచ్చితంగా ఈ సినిమాని తక్కువ ధరకి తమకే ఇవ్వాలని ఏజెంట్ సినిమా డిస్ట్రిబ్యూటర్స్ పట్టు పట్టే అవకాశం ఉంది. మరో వైపు డిసెంబర్ నెలలో వరుసగా సినిమాలు ఉన్నాయి. తరువాత జనవరిలో కూడా పెద్ద సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఏదైనా మూవీకి పోటీగా రిలీజ్ చేస్తే ఓపెనింగ్స్ మీద ఎఫెక్ట్ పడే అవకాశం ఉంది. ఇన్ని ఇబ్బందుల మధ్య సినిమాని ఎలా రిలీజ్ చేయాలో అనే దానిపై చిత్ర యూనిట్ టెన్సన్ పడుతోంది. అయితే జనవరి ఆఖరులో లేదంటే ఫిబ్రవరిలో కరెక్ట్ డేట్ చూసుకొని మూవీని రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు.

దానిపై ఇప్పటి వరకు క్లారిటీ రాలేదు. దర్శకుడు విఐ ఆనంద్ ఈ సినిమాతో సూపర్ హిట్ కొట్టాలనే కసితో ఉన్నారు. అలాగే మైఖేల్ డిజాస్టర్ కావడంతో భైరవకొనతో ట్రాక్ ఎక్కాలని సందీప్ కిషన్ ప్రయత్నం చేస్తున్నారు. భారీ బడ్జెట్ తో తీసిన సినిమా కావడంతో నష్టాలు రాకుండా సక్సెస్ కొట్టి కాస్తా సేఫ్ జోన్ లోకి వెళ్లాలని నిర్మాతలు ఆలోచిస్తున్నారు.

# జెబ్బల గౌనులో సీతాకక చిలుక!

గ్లామర్..ట్యాలెంట్.. హాట్ నెస్ ఇవన్నీ ఒకే ఒరలో ఇమిడితే అదే మిల్కీబ్యూటీ తమన్నా. ఫ్యాషన్స్ పరంగా తమన్నా ఎంపికలు అన్నివేళలా యువతరంలో హాట్ టాపిక్. ఎలాంటి సెలక్షన్ అయినా అమ్మడు వన్నే తేగల అందం సొంతం. చరమాంకానికి చేరువలో ఉన్నా? ఇంకా అటెన్షన్ డ్రా చేస్తుందంటే? కారణం బ్యూటీలో ఆ అదనపు క్వాలిటీ అన్నది గుర్తించాల్సిన అంశం. ఇప్పటికీ హీరోయిన్ గా ఛాన్సులు అందు కుంటూ...సహాయ పాత్రల్లో సైతం మెప్పించే ప్రత్యుం వంటివి తమన్నా క్రెడ్ బిలిటీని మరింత మెరుగు పరుస్తున్నాయి. తాజాగా అమ్మడు ది గ్లోబల్ స్పా కవర్ పేజీ కోసం ఇచ్చిన మిల్కీ భంగిమలు ఆకట్టుకుంటున్నాయి. స్టైలిష్ జెబ్బల గౌనులో




తమన్నా తళకులీనిన వైనం ఆకర్షిస్తుం ది. సీతాకోక చిలుక రెక్కలు విప్పి గాల్లోకి ఎగిరితే ఎంత అందంగా ఉంటుందో? అదే మాదిరి తమన్నా బోట్ పై అలా విహారం చేస్తూ అంతే ఆకర్షిస్తుంది. ఈ ఫోటోని ఉద్దేశించి తమన్నా ఆసక్తికర పోస్ట్ చేసింది. నేను స్థిరంగా పని చేస్తున్నానని అనుకుంటున్నా. మీ స్వీయ సంరక్షణ కీలకం. నా ఉదయం నా ఆలోచనలతోనే మొదలువుతంది.

ఆ డే ఏం చేయాలో దానికి సిద్దంగా ఉంటాను. ఒత్తిడికి లోనుకాకుండా నిర్మాణాత్మకంగా ఈ రోజు ఇలా అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇక తమన్నా ఇతర భాషల్లో ఫేమస్ అయ్యే ప్రయత్నాల్లో ఉంది. ఇటీవలే మాలీవుడ్ లోకి జంప్ అయింది. ప్రస్తుతం అక్కడో సినిమా చేస్తుంది. అలాగే తమిళ్ లోనూ మిల్కీ చేతిలో రెండు రెండు సినిమాలున్నాయి. ఇక బాలీవుడ్ లో ఓ సినిమా చేస్తుంది. మరోవైపు విజయ్ వర్మతోనూ పీకల్లోతూ ప్రేమలో మునిగి తేలుతోంది. వివాహ బంధంతో ఒకటి కావడానికి రెడీ అవుతున్నట్లు మీడియా కథనాలు వెడెక్కిస్తున్నాయి.

# నిహారిక మాయ చేసే నవ్వుతో!

నిహారిక కొణిదెల ఈ పేరు గురించి తెలుగు వారికి కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. మెగాడాటర్‌గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. నటిగా మంచి గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఓ వైపు నటిస్తూనే.. మరోవైపు నిర్మాతగా రాణిస్తోంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ.. అదిరిపోయే హాట్ ఫొటోషూట్‌లో కనువిందు చేసి సెగలు పుట్టించింది. వివరాల్లోకి వెళితే.. 'ఒక మనసు' చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన నిహారిక.. 'హ్యాపీ వెడ్డింగ్', 'సూర్యకాంతం' వంటి చిత్రాలతో అలరించేందుకు ప్రయత్నాలు చేసింది. కానీ పెద్దగా ఆకట్టుకోలేదు. ఆ తర్వాత ఆమె నటించిన వెబ్ సిరీస్ ముద్ద పప్పు ఆవకాయ మాత్రం మంచి ఆదరణ పొందడంతో ప్రేక్షకులకు కాస్త దగ్గరైంది. కెరీర్?లో సాఫీగా సాగుతున్న



సమయంలో పెళ్లి చేసుకుని కొంత కాలం సినిమాలకు దూరమైంది. అయినా నిర్మాతగా చిత్రాలను నిర్మించింది. ఆ తర్వాత పర్సనల్? లైఫ్?లో డివోర్స్ తీసుకుని మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అనంతరం మళ్లీ కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. రీసెంట్‌గా 'డెడ్ పిక్సెల్స్' అనే సిరీస్?తో ఆడియెన్స్‌ను పలకరించింది. ఇదే సమయంలో సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్?గా ఉంటోంది ఫొటోలను షేర్ చేస్తోంది. లైఫ్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తోంది. అయితే సినిమాల్లో చాలా వరకు ట్రెడిషనల్‌గా కనిపించే ఈ భామ.. బయట మాత్రం ఫుల్ ట్రెండీగా దర్శనమిస్తోంది. తాజాగా మరో కొత్త ఫొటోషూట్‌తో కాస్త హీట్ పెంచింది. ఆరెంజ్ కలర్ ఆఫ్ షోల్డర్ లాంగ్ స్లీవ్ స్వెటర్ ధరించి అందాలను ఆరబోసింది. ఒడిలో దిండు పెట్టుకుని నవ్వుతూ పోజులు ఇచ్చింది. ఆ పిక్స్ నెటిజన్లను బాగా ఆకట్టుకున్నాయి.

ప్రస్తుతం నిహారిక.. తన అన్న వరుణ్ తేజ్ పెళ్లి పనుల్లో బిజీగా ఉంటుంది. ఫ్యామిలీతో కలిసి ఎక్కువగా టైమ్ స్పెండ్ చేస్తోంది. వాటికి సంబంధించిన విషయాలను పంచుకుంటోంది. ఇకపోతే ఈమె.. ఓ యువ హీరో సరసన నటించనుందని టాక్ వినిపిస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు బయటకు రానున్నాయి. చూడాలి మరి సెకండ్స్ ఇన్నింగ్స్‌లోనైనా మెగా డాటర్ ఎలాంటి రిజల్ట్‌ను అందుకుంటోందో..




మధిర: దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ తయారైందని భారాస అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. ప్రతి ఇంటికీ మంచినీరు ఇచ్చే ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. చిత్తశుద్ధితో పనిచేస్తేనే విజయాలు సొంతమవుతాయని చెప్పారు. "భట్టి విక్రమార్క మధిరను పట్టించుకోలేదు. ఆయనకు ఓటేస్తే నష్టమే జరుగుతుంది. చుట్టపుచూపుగా నియోజకవర్గానికి వస్తుంటారు. కాంగ్రెస్ పార్టీ దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుంది. దళిత వర్గం నుంచి ఒక్క ఓటు కూడా భట్టి విక్రమార్కకు పడకూడదు. భారాస అభ్యర్థి కమల్‌రాజును గెలిపిస్తే మధిరలో దళితులందరికీ దళితబంధు ఇస్తాం. కాంగ్రెస్‌లో డజను మంది ముఖ్యమంత్రి అభ్యర్థులున్నారు. వాళ్లకి మళ్లీ వచ్చేది 20 సీట్లే. భారాస అద్భుతమైన విజయం సాధించబోతోంది. గతం కంటే మనకి ఇంకో రెండు సీట్లు ఎక్కువే వస్తాయి"అని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. మొదటికే మోసం..** "కాంగ్రెస్ హయాంలో మధిరలో కరెంటు ఉండేదా? ఇప్పుడు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం. రైతుబంధు ఇవ్వొద్దు.. కరెంట్ ఇవ్వొద్దని కాంగ్రెస్ అంటోంది. ధరణి స్థానంలో భూమాత పెడతారట. వాళ్లు పెట్టేది భూమాత కాదు.. భూమేత. భారాసను గెలిపిస్తే.. పదేళ్ల నుంచి కొనసాగుతున్న అభివృద్ధి బ్రహ్మాండంగా ముందుకు పోతుంది.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. మొదటికే మోసం వస్తుంది." అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రం గురించి అవగాహనే లేదని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లాను ఆనుకొని పారుతున్న గోదావరి నుంచి లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథా అవుతున్నాయని, వాటిని ఒడిసి పట్టి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందించాలన్న ఆలోచన కాంగ్రెస్ నాయకులకు ఎందుకు రాలేదని కేసీఆర్ ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే సీతమ్మసాగర్ నిండుకుండను తలపించి..మధిర నియోజకవర్గంలో కరువు అనే మాట వినిపించదని ఆయన అన్నారు. ఇంత మంచి ప్రణాళికలతో ముందుకెళ్తున్న భారాసకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**50 ఏళ్లల్లో కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేకపోయారు..** వైరాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. "ప్రజాస్వామ్యంలో ప్రజల వద్ద ఉన్న బలమైన ఆయుధం.. ఓటు. సరిగా ఆలోచించి సరైన వ్యక్తికి ఓటేస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుంది. ఏ రాష్ట్రం అయినా బాగుపడిందా.. లేదా.. అనేది చెప్పడానికి కొన్ని అంశాలు ఉంటాయి. వాటిలో ప్రధానమైనది తలసరి ఆదాయం. ఇవాళ తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. కాంగ్రెస్ హయాంలో పట్టణాలు, గ్రామాల పరిస్థితి ఎలా ఉండేదో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఇప్పుడు భారాస తీసుకొచ్చిన మార్పులు ఎలా ఉన్నాయో కూడా ప్రజలు గమనించవచ్చు. ఎన్నో అద్భుతమైన పనులు చేసుకున్నాం. 50 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజల జీవితాలు ఎలా ఉన్నాయి? భారాస అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్లలో ఎలాంటి మార్పులు వచ్చాయో ప్రజలు ఆలోచించాలని కోరుతున్నాను. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు జరిగిన మంచి ఏదీ లేదు. లేనోడు మరింత పేదోడిగా మారిపోయారు. ఎవరికీ ఎలాంటి ప్రయోజనం జరగలేదు. వైరా ప్రాజెక్టు కింద నీళు పారితే గతంలో పన్నులు వసూలు చేశారు. భారాస వచ్చాక పన్నులు రద్దు చేశాం. పోడు భూముల పంపిణీ కింద 3,650 కుటుంబాలకు 7,140 ఎకరాలకు పట్టాలు ఇచ్చాం. పోడు భూములు ఇవ్వడంతో పాటు రైతుబంధు అమలు చేస్తున్నాం. 3,659 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం. వైరాలో 45 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం. 50 ఏళ్లల్లో కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేకపోయింది ఈ కాంగ్రెస్. మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి చేసి ఇంటింటికీ మంచి నీరు ఇవ్వలేకపోతే.. ఓట్లు అడగమని చెప్పా. చెప్పినట్టుగానే పూర్తి చేశాం.. మంచినీరు అందించాం. ఇవాళ తెలంగాణలో అమలవుతున్న పథకాలు, జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గమనించాలి.




హైదరాబాద్: తొమ్మిదిన్నరేళ్ల అధికారంలో ఉన్న భారాస తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ విమర్శించారు. కేంద్రప్రభుత్వ అభివృద్ధిని విపక్ష నేతలు సైతం కొనియాడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోనూ అభివృద్ధి జరగాలంటే భాజపాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురానగర్‌లో భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి తరఫున ఆమె ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక లోటును దాచిపెడుతోందని నిర్మలా సీతారామన్ ఆరోపించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ మారుతోందన్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు కేంద్రం కృషి చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని విమర్శించారు. "బంగారు తెలంగాణను ఇవాళ అప్పులపాలు చేశారు. ఒక్క ప్రాజెక్టు కూడా సరిగా పూర్తి కాలేదు.

ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. హైదరాబాద్‌లో ఎప్పట్నుంచో ఉన్న పరిశ్రమలు చూపిస్తున్నారు తప్ప ఇతర జిల్లాల్లో అభివృద్ధి జరగలేదు" అని నిర్మల ఆరోపించారు.




దిల్లీ: దేశ రాజధాని దిల్లీ సహా ఉత్తరభారతంలో ఏటా శీతాకాలంలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని కట్టడి చేసేలా ఆదేశాలివ్వాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పంజాబ్‌లో పంట వ్యర్థాల కాల్చివేతకు సంబంధించి ఆ రాష్ట్రం ఇచ్చిన నివేదికపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రైతుల ను ఎందుకు విలన్లుగా చూపిస్తున్నారని పెదవి విరిచింది. "ఇక్కడ ఎందుకు ప్రతిసారీ రైతులను విలన్లుగా చూపిస్తున్నారు. ఈ కోర్టులో మేం వాళ్లను విచారించడం లేదు. పంట వ్యర్థాలను కాల్చివేయడానికి రైతులకు పలు కారణాలు ఉండొచ్చు. యంత్రాలతో చేసే పంట వ్యర్థాల ప్రక్రియను మీరే (పంజాబ్ ప్రభుత్వం) ఎందుకు 100శాతం ఉచితంగా చేపట్టడం లేదు. ఈ విషయంలో హరియాణా ప్రభుత్వం నుంచి సలహాలు తీసుకోండి. పంట వ్యర్థాలను కాల్చకుండా ఉండేందుకు రైతులకు ఆ ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోంది" అని సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వానికి సూచించింది. దేశ రాజధాని ప్రాంతంలో వాయు కాలుష్య కట్టడి కోసం దిల్లీ, దాని పొరుగు రాష్ట్రాలు కఠిన చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. "గత ఆరేళ్లతో పోలిస్తే ఈ నవంబరులో దిల్లీ మరింత కాలుష్య నగరంగా మారింది. సమస్య ఏంటో అందరికీ తెలుసు. దాన్ని అరికట్టే బాధ్యత మీదే" అని కోర్టు వ్యాఖ్యానించింది. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాల కాల్చివేత ఘటనలపై నివేదిక ఇవ్వాలని దిల్లీ, యూపీ ప్రభుత్వాలకు కోర్టు ఆదేశాలిచ్చింది. అనంతరం ఈ కేసులో తదుపరి విచారణను డిసెంబరు 5వ తేదీకి వాయిదా వేసింది.

**మా ఉత్తర్వులను పట్టించుకోవట్లేదు..** ఈ సందర్భంగా దిల్లీ-మేరఠ్ ఆర్ఆర్‌టీఎస్ (రీజినల్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్) నెట్‌వర్క్‌కు దిల్లీ ప్రభుత్వం నుంచి నిధులు ఆలస్యమవడంపై కోర్టు తీవ్రంగా ఆగ్రహించింది. "మీరు మా ఉత్తర్వులను పాటించడం లేదు. ఇక, మాకు మరో మార్గం లేదు.

వారం రోజుల్లోగా దిల్లీ ప్రభుత్వం ఆ నిధులను చెల్లించాలి. లేదంటే మీ పార్టీ (ఆమ్ ఆద్మీ) ప్రకటనల కోసం కేటాయించిన నిధుల్లో నుంచి ఆ డబ్బులు బదిలీ చేస్తాం" అని కోర్టు హెచ్చరించింది.




వనపర్తి: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. పదేళ్లు కేసీఆర్‌కు అవకాశం ఇస్తే.. ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. భారాసకు మరోసారి అవకాశం ఇస్తే తెలంగాణ పరిస్థితిని ఊహించలేమన్నారు. వనపర్తిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. "ఇకపై అభివృద్ధి కోసం ఎవరి దగ్గరో చేతులు చాచాల్సిన అవసరం లేదు. మన అభివృద్ధి.. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. వనపర్తికి పరిశ్రమలు రావాలంటే ఇక్కడ కాంగ్రెస్ గెలవాలి. పాలమూరు జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీసుకునేలా ప్రజల నిర్ణయం ఉండాలి. తెలంగాణ వస్తే రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు ఉండవు అనుకున్నాం. సింగరేణి, విద్యుత్ కార్మికులు తమ బతుకులు బాగుపడతాయని అనుకున్నారు. దళితులు, గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్ కుటుంబం.. భారాస నేతల కలలు మాత్రమే నెరవేరాయి. తెలంగాణ తీసుకొచ్చామని చెప్పిన వారికి పదేళ్లు అవకాశం ఇచ్చారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ కాదా? ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ఎంతో నష్టం జరుగుతుందని తెలిసినా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. మరి అలాంటి కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజలపై లేదా? భారాసకు మరో అవకాశం ఇచ్చే విషయంలో ఈ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ గెలవాలి. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

**పాలమూరు ఎత్తిపోతల ఎందుకు పూర్తి చేయలేదు? :** నాగర్‌కర్నూల్: పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని భారాస ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నగర్‌కర్నూల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో రేవంత్ పాల్గొని ప్రసంగించారు. పదేళ్లలో గిరిజనులను ఆదుకునే ప్రయత్నం ఎందుకు చేయలేదని సీఎం కేసీఆర్‌ను నిలదీశారు. "డిసెంబరు 9న తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం. ఇందిరమ్మ రాజ్యం తెస్తాం. భారాస నేతలు ఓట్లు కొనుగోలు చేసి అందలం ఎక్కాలని కలలు కంటున్నారు. కాంగ్రెస్ హయాంలోనే మేజర్ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యాయి.

కేసీఆర్ స్వగ్రామం చింతమడకలో రోడ్డు, గుడి, బడి నిర్మించింది కాంగ్రెస్సే. ప్రపంచానికి ఐటీ నిపుణులను ఎగుమతి చేసింది ఇందిరమ్మ రాజ్యం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా పాలమూరులో వలసలు ఆగలేదు" అని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

## గంగుల.. నిన్నెందుకు గెలిపించాలి?



కరీంనగర్: మంత్రి గంగుల కమలాకర్‌పై బీజేపీ నేత బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గంగులను ఎందుకు గెలిపించాలని ప్రశ్నల వర్షం కురిపించారు. అవినీతిపరులు ఎవరో తేల్చుకుందామని.. ఆస్తులన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమా అంటూ బండి సంజయ్ సవాల్ విసిరారు.

**అసలేమన్నారంటే?..** "గంగుల%ా% నిన్నెందుకు గెలిపించాలి. రేషన్ మంత్రివి.. ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చావా? బీసీ మంత్రివి%ా% ఎంత మందికి బీసీ బంధు ఇచ్చినవ్? వడ్ల మంత్రివి%ా% తాలు, కటింగ్ పేరుతో క్వింటాలుకు 10 కిలోలు దోచుకుంటావా? పంట నష్టపోతే పరిహారం ఎందుకివ్వలేదు? 15 ఏళ్లుగా ఎమ్మెల్యేవి.. పేదలకు ఇండ్లు ఎందుకు ఇవ్వలేదు? సిగ్గు లేకుండా పేదల ఇండ్లను కూల్చివేయిస్తావా? ఎంపీగా కరీంనగర్ అభివృద్ధి కోసం నేను తెచ్చిన నిధులివిగో.. అవినీతిపరులు ఎవరో తేల్చుకుందామా?.. ఆస్తులన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమా?" అంటూ బీజేపీ నేత ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. వరికి మద్దతు ధర రూ.3100 ఇస్తామని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

## బెదిరిస్తే భయపడం.. మేము ఫైటర్లమే..



సిద్దిపేట: గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మల్లన సాగర్ భూ నిర్వాసితుల ఆర్అండ్ఆర్ కాలనీలో ఈటెల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "బెదిరిస్తే భయపడం.. మేము ఫైటర్లం.

ప్రజలకు అండగా ఉంటాం.. కాలికి ముళ్ళు గుచ్చితే పన్నుతో తీస్త. ఎవరైతే మల్లన్న సాగర్ భూ నిర్వాసితులను చెట్టుకొకలను పుట్టకొకలను చేశారో వాళ్ళే నా పై పోటీ చేసే దమ్ము లేక బీజేపోల్లను రానివ్వొద్దు అంటున్నారు. మీకు బాధ ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టండి. ప్రభుత్వ విలువ ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇస్తుంటే మార్కెట్ ధర ప్రకారం ఇవ్వాలని నేను అన్నా నా మాట వినలేదు. భూ నిర్వాతులకు భూములను దూరం చేసి వాళ్ళను అడ్డా మీద కూలీలను చేశారు.

దౌర్జన్యాన్ని, పోలీసులను నమ్ముకున్నోల్లు ఎప్పటికీ బాగుపడరు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి నాలుగు సిలిండర్లు ఉచితంగా అధిస్తాం. అదే విధంగా కళ్యాణ లక్ష్మీ లక్ష నుంచి రెండు లక్షలకు పెంచుతాం. రూ.2100 ఉన్న వడ్లకి రూ.3100లకు పెంచుతూ మొత్తం ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తాం" అని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.

## కేసీఆర్ ధన బలం, ప్రజా బలానికి మధ్య పోరాటమే ఈ ఎన్నికలు

ఖమ్మం : కేసీఅర్ ధన బలానికి.. ప్రజా బలానికి మధ్య జరుగుతున్న పోరాటమే ఈ ఎన్నికలని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నేడు ఆయన చర్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ



స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. కేసీఆర్ పాలనలో నిరుద్యోగులు మోస పోయారన్నారు. కరెంట్ విషయంలో కేసీఆర్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు చూపిస్తున్నాయన్నారు. భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యను గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

## ప్రభుత్వం దేవుడికి ఇచ్చిన మాట తప్పింది

భద్రాద్రి కొత్తగూడెం : ఈ ప్రభుత్వం దేవుడికి ఇచ్చిన మాట తప్పిందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నేడు చర్లలో కాంగ్రెస్ పార్టీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. సాక్షాత్తు శ్రీ రాముడు కొలువైన ఆలయం అభివృద్ధి పనులు వాగ్దానం అమలు కాలేదన్నారు. గోదావరి వరద బాధితులకు ఇచ్చిన హామీలు నెరవేరలేదన్నారు. భద్రాద్రి



శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో పూజ్యులు ఎన్టీఆర్ రాజకీయ అవకాశం ఇచ్చారని తుమ్మల పేర్కొన్నారు. భద్రాచలం డివిజన్‌లో గిరిజనులు, ఆదివాసుల అభివృద్ధికి కృషి చేశానన్నారు. భద్రాచలం కరకట్ట హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణంతో నాగరిక అభివృద్ధి వైపు నడిపించానన్నారు. తమపై నమ్మకం ఉంటే భద్రాచలం ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి పోదెం వీరయ్యను గెలిపించాలని తుమ్మల కోరారు.

## చంద్రబాబు బెయిల్‌పై సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం

అమరావతి: చంద్రబాబు బెయిల్‌పై సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో నిందితుడైన మాజీ సీఎం చంద్రబాబునాయుడికి హైకోర్టు పూర్తిస్థాయి బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. కంటి శస్త్ర చికిత్స నిమిత్తం మంజూరు చేసిన తాత్కాలిక బెయిల్‌ను పూర్తిస్థాయి బెయిల్‌గా మారుస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. తాత్కాలిక బెయిల్ సందర్భంగా జారీచేసిన బెయిల్ బాండ్ ఆధారంగా చంద్రబాబును విడుదల చేయాలని ఆదేశించింది. ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం గానీ, అందులో పాల్గొనడంగానీ చేయరాదంటూ అప్పట్లో విధించిన షరతులను హైకోర్టు సడలించింది. అయితే, బెయిల్ విషయంలో సుప్రీంకోర్టు నిర్దేశించిన కొలమానాలకు విరుద్ధంగా హైకోర్టు వ్యవహరించిందని, పరిధి దాటినట్లనిపిస్తోందని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. చంద్రబాబు నాయుడు లేవనెత్తని పలు అంశాల జోలికి హైకోర్టు వెళ్లింది. వాటిని హైకోర్టు పరిగణనలోకి తీసుకుని ఉండకూడదు. అందువల్ల హైకోర్టు తీర్పు లోపభూయిష్టం. బెయిల్ దశలో హైకోర్టు తన పరిధిని దాటి వ్యవహరించింది. ఆధారాల గురించి హైకోర్టు వ్యక్తంచేసిన అభిప్రాయాల విషయంలో పరిధి దాటింది. దర్యాప్తు కొనసాగుతుండగా దర్యాప్తులో లోపాలను ప్రస్తావించింది. బెయిల్ పిటిషన్ విచారణను అడ్డంపెట్టుకున్న తెలుగుదేశం పార్టీ వర్గాలు దర్యాప్తునకు అడ్డుగోడలా నిలిచాయి. సీఐడీ కోరిన వివరాలు ఏ మాత్రం అందజేయలేదు. కేసు పూర్వాపరాల్లోకి వెళ్లి తీర్పునివ్వడం ద్వారా కింది కోర్టు అధికారాల్లో హైకోర్టులో జోక్యం చేసుకున్నట్లయింది. వాస్తవానికి బెయిల్ కేసుల్లో కేసు పూర్వాపరాల్లోకి, లోతుల్లోకి వెళ్లకూడదు. బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగే సమయంలో చంద్రబాబు న్యాయవాదులు తమ వాదనలను వినిపించలేదు. దీనిపై సీఐడీ అభ్యంతరం లేవనెత్తింది. ఈ అభ్యంతరాన్ని హైకోర్టు రికార్డ్ కూడా చేసింది. ఈ బెయిల్ పిటిషన్ విషయంలో హైకోర్టు తీరు అసాధారణం. ఆరోపణలు, దర్యాప్తుపై కింది కోర్టు చేయాల్సిన పూర్తిస్థాయి ట్రయిల్‌ను హైకోర్టు నిర్వహించినట్లయింది.' అని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

## సీఎం పదవిపై రేణుకా చౌదరి ఆసక్తికర వ్యాఖ్యలు

ఖమ్మం: ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు అడ్డు పడ్డా పదికి పది కాంగ్రెస్ గెలుస్తుందని మాజీ ఎంపీ రేణుకా చౌదరి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. "సీఎం పదవిని చాలా మంది ఆశిస్తారు... గెలిచి వచ్చిన వారి హక్కు ... హై కామాండ్ నిర్ణయం. కర్ణాటకలో డీకే శివరాం సీఎం అనుకున్నారు.... కానీ సిద్ద రామయ్య సీఎం అయ్యారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యేంత సీట్లు కాంగ్రెస్‌కు వస్తాయి" అని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి వెళ్లాయన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లతో నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారన్నారు. 18 ఏళ్ళ యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ అని అన్నారు. బీఆర్ఎస్ కొత్త సినిమాను ప్రజలు నమ్మరని.. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. "నన్ను ఆంధ్రాకు ఆహ్వానించారు... సంతోషం అనిపించింది" అని అన్నారు. ఓట్లకు డబ్బులు పంచి గెలుద్దాం అనుకునే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. అసమర్ధ ప్రభుత్వాలు... ప్రజలను హింసించారని... మైనారిటీలు కాంగ్రెస్ వెంట ఉన్నారని మాజీ ఎంపీ అన్నారు. ఎంఐఎంకి మైనారిటీలు దూరం అయ్యారని.. మహ్మద్ అజారుద్దీన్ ప్రచారంలో పాల్గొంటున్నారని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. కడుతుండంగానే డబుల్ బెడ్ రూం ఇళ్ళు కూలిపోతున్నాయని మండిపడ్డారు. లక్షలాది మంది ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళు కట్టించామని గుర్తుచేశారు. మహారాష్ట్ర పోయి సీఎం కేసీఆర్ రైతు బంధు అంటే నవ్వు వస్తుందన్నారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర టీఆర్ఎస్ ది అని విమర్శించారు. భవిష్యత్తు ఉండాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కేటీఆర్ ఐటీ కింగ్ అంటా... వాస్తవాలను మరిచిపోవద్దన్నారు. ఓటు సామాన్యుడికి బ్రహ్మాస్త్రమన్నారు. సంభాని, ఎడవల్లి కృష్ణ పార్టీ మారటం బాధ కలిగించిందన్నారు. కమ్యూనిస్టులతో పొత్తులపై భట్టి విక్రమార్క చర్చలు జరిపారని.. భవిష్యత్తులో మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం బాధాకరమన్నారు. టీడీపీ పోటీ చేయకపోవడం... మద్దతు ప్రకటించటం... సీపీఐ కూడా మద్దతు ప్రకటించటం సంతోషమని రేణకా చౌదరి పేర్కొన్నారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : VISHWANATH V, Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com